
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
శుక్రవారం 19 జనవరి 2024



# పంచాయతీలకు.. నిధులు

- ఫలించిన సర్పంచ్‌ల పోరాటం
- ఎట్టకేలకు దిగొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం
- 1172 పంచాయతీలకు రూ.41.01 కోట్లు
- పంచాయతీ ఖాతాలకు ఆర్థిక సంఘం నిధుల జమ

**ఎట్టకేలకు నిధుల కోసం పంచాయతీల ప్రథమ పౌరుల పోరాటం ఫలించింది. ఆర్థిక సంఘం నిధులను పంచాయతీల ఖాతాలకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. పంచాయతీ ఎన్నికల్లో గెలిచినప్పటి నుంచి నిధుల లేమితో తాము పనులు ఏమీ చేయలేక పోతున్నామంటూ సర్పంచ్‌లు వినూత్న రీతుల్లో రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. పార్టీలకు అతీతంగా సర్పంచ్‌లు నిధుల కోసం రోడ్డెక్కారు. ఆర్థిక సంఘం నిధులను వాడుకోవడంపై కేంద్ర ప్రభుత్వానికి కూడా రాష్ట్ర ప్రభుత్వంపై సర్పంచ్‌లు ఫిర్యాదులు చేశారు. ఈ క్రమంలో గురువారం పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సర్పంచ్‌లు నిధులు సాధించుకున్నారు.**



(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

సర్పంచ్‌ల ఉద్యమం ఫలించింది. ఆర్థిక సంఘం నిధులను దారి మళ్లించడంపై పార్టీలకు అతీతంగా సర్పంచ్‌లు చేసిన పోరాటంతో రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ నిధుల అక్రమాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్లారు. సర్పంచ్‌ల నిధుల ఉద్యమానికి వైసీపీ మినహా అన్ని రాజకీయ పక్షాలు మద్దతు ఇచ్చాయి. చివరకు సర్పంచ్‌లు సంక్రాంతి పండుగ రోజు భిక్షాటన కూడా చేశారు. ఇలా అనేక రూపాల్లో ఉద్యమం తీవ్రం చేయడంతో ప్రభుత్వం తలవంచక తప్పలేదు. ఎట్టకేలకు 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీల ఖాతాలకు జమ కావడంతో సర్పంచ్‌లు, సదరు సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. కొంత మేర ఆర్థిక ఇక్కట్ల నుంచి పంచాయతీలు గట్టెక్కనున్నాయి. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిలాలకు సంబంధించి రూ.41.05 కోట్లు జమయ్యాయి. పల్నాడు జిల్లాలోని 519 పంచాయతీలకు రూ.17,58,79,659, బాపట్ల జిల్లాలోని 426 పంచాయతీలకు రూ.13,70,09,439 నిధులు విడుదలయ్యాయి. గుంటూరు జిల్లాకు సంబంధించి 227 పంచాయతీలకు రూ.9,72,62,511 జమ చేశారు. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా నిధులను పంచాయతీలు ఖర్చు చేయాల్సి ఉంది. ఆర్థిక ఇబ్బందులతో కునారిల్లుతున్న పంచాయతీలు ఈ నిధులతో కొంతమేర నిలదొక్కుకునే అవకాశం ఏర్పడింది. గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తీర్చే అవకాశం సర్పంచ్‌లకు వచ్చింది.

### నాలుగున్నరేళ్లుగా మళ్లింపు

జనాభా ప్రాతిపదికన పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తోంది. అయితే నాలుగున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను దారి మళ్లించేసింది. వాటిని సొంతానికి వాడేసుకుంది. 15వ ఆర్థిక సంఘం నిధులను పంచాయతీ ఖాతాలకు జమ చేయాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను కూడా రాష్ట్ర ప్రభుత్వం బుట్టదాఖలు చేసింది. గ్రామ స్వరాజ్యం తీసుకువస్తున్నామని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. పంచాయతీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించివేస్తున్నది. ఇప్పటికే సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి అధికారాలకు గండి కొట్టిందన్న విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం పీడీ ఖాతాలకు బదిలీ చేసుకుంది. సచివాలయాల నిర్వహణ ఖర్చును కూడా స్థానిక సంస్థలపై వేస్తోంది. నిధుల్లేక పల్లెల్లో కనీసం పారిశుధ్య పనులను నిర్వహించలేని దుస్థితిని పంచాయతీలు ఎదుర్కొంటున్నాయి. నిధులు జమ చేయాలని సర్పంచ్‌లు ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో నిధుల కోసం సర్పంచ్‌లు ఉద్యమాలను ఉధృతం చేశారు. సొంత నిధులతో పనులు చేపట్టి అప్పులు పాలైన పలువురు సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలున్నాయి. అయినా రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం స్పందించడంతో పాటు సర్పంచ్‌ల ఉద్యమంతో ఉక్కిరిబిక్కిరి అయిన రాష్ట్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. వెరసి 15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా పంచాయతీ బ్యాంక్ ఖాతాలకు జమ చేసినట్లుగా ప్రభుత్వం ఉత్తర్వులను విడుదల చేసింది.

### కేంద్రం ఆదేశాలు పట్టించుకోకుండా..


పంచాయతీల్లో మౌలిక వసతులకు సంబంధించిన పనులను చేపట్టాలని కేంద్రం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసింది. జలవనరులను పెంపొందించుకునేందుకు చెరువులు, కుంటలు అభివృద్ధి, చెక్‌డ్యాంల నిర్మాణం, ఇంకుడు గుంతలు ఏర్పాటు, తాగునీటి పథకాల అభివృద్ధి, పారిశుధ్యం మెరుగుదల, మరుగుదొడ్ల నిర్మాణం, వ్యర్థాల నిర్వాహణ తదితర పనులకు ఆర్థిక సంఘం నిధుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం సూచించింది. నిధుల వినియోగానికి సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం తుంగలోతొక్కింది. అయితే ఇందుకు విరుద్ధంగా నిధులను ప్రభుత్వం దారిమళ్లించి వాడేసుకుంది. 15వ ఆర్థిక సంఘం గత విడత నిధుల్లో దాదాపు రూ.81కోట్లు ఇతరాలకు వినియోగించుకుంది.



**ఉద్యమాలతో సాధించుకున్నాం**

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు జమ చేసింది. ఉద్యమాల ఫలితంగానే ఈ నిధులు సాధించుకున్నాం. ఈ నిధులను పంచాయతీల్లో అభివృద్ధి పనులకు వినియోగిస్తాం. భవిష్యత్‌లో కూడా పంచాయతీలకు నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలి.

- డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, పంచాయతీ పరిషత్ జాతీయ కార్యదర్శి



# జంగాకు షాక్?

- టిక్కెట్ లేదని తేల్చిన అధిష్ఠానం
- మళ్లీ మహేష్‌రెడ్డే పోటీ చేస్తారని వెల్లడి
- ఎమ్మెల్యే పార్థసారథితో కృష్ణమూర్తి భేటీ
- ఎమ్మెల్సీ కృష్ణమూర్తి ప్రయాణంపై ఊహాగానాలు



ఎమ్మెల్యే పార్థసారథి కార్యాలయంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

నరసరావుపేట, జనవరి 18: ఈ సారి నా ఓటు నేనే వేసుకుంటా.. గురజాల నుంచి పోటీ చేస్తా.. అని ప్రకటించిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికి వైసీపీ అధిష్ఠానం షాక్ ఇచ్చింది. గురజాల టిక్కెట్‌ను తనకు ఇవ్వాలని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఎంతోకాలంగా అధిష్ఠానాన్ని కోరుతున్నారు. ఈ మేరకు నియోజకవర్గంలో సమావేశాలు కూడా గతంలో ఏర్పాటు చేశారు. అయితే జంగాకు టిక్కెట్ ఇచ్చేందుకు అధిష్ఠానం నిరాకరించినట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ సారి కూడా కాసు మహేష్‌రెడ్డే గురజాల నుంచి పోటీ చేస్తారని జంగాకు తేల్చిచెప్పినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరనున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే పార్థసారథితో పెనమలూరులోని ఆయన కార్యాలయంలో జంగా కృష్ణమూర్తి గురువారం భేటీ అయ్యారు. వీరిద్దరి కలయిక రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే పార్థసారథి టీడీపీలోకి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్న క్రమంలో జంగా రాజకీయ ప్రయాణంపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే జంగా తన నిర్ణయాన్ని ఇంకా తెలియజేయలేదు.

### జంగా తీవ్ర అసంతృప్తి

అధిష్ఠానం మాటలతో జంగా తీవ్ర అసంతృప్తికి లోనయ్యారని తెలిసింది. తనకు పార్టీలో అడుగడుగునా అవమానం జరుగుతోందని సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీటీడీ పదవి ఆశించానని ఆ పదవి కూడా దక్కలేదని, ఈ ఎన్నికల్లో తనకు గురజాల టిక్కెట్ ఇస్తానని జగన్‌మోహనరెడ్డి ఇచ్చిన హామీ కూడా అమలు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.


## వేటు తప్పదా..?

- ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఎన్నికల సంఘం సీరియస్
- తాజా చర్యలతో జిల్లా యంత్రాంగంలో ఉలికిపాటు
- ఫాం7ల దుర్వినియోగం విషయంలో ప్రత్యేక దృష్టి
- సహకరించిన సిబ్బంది.. ఇతరత్రా అంశాలపై ఈసీ ఆరా

## ఉపాధ్యాయుడు సస్పెన్షన్

- బాలికపై అత్యాచార ఘటనలో విద్యాశాఖ చర్యలు

## రజకుల స్థలం వైసీపీ నేతల కబ్జా

- నరసరావుపేటలో మహిళల ధర్నా
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

7 లో..




మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నారా లోకేశ్

# ఎన్టీఆర్‌తోనే తెలుగుజాతికి గుర్తింపు

- వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతుల్లో టీడీపీ నేతలు
- అన్నదానం, రక్తదానంతో నివాళులు అర్పించిన తమ్ముళ్లు



ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు జీవీ, డాక్టర్ చదలవాడ, డాక్టర్ కడియాల, నల్లపాటి, డాక్టర్ లలిత్‌సాగర్ తదితరులు

నరసరావుపేట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతికి గుర్తింపు, గౌరవం తెచ్చిన మహనీయుడు ఎన్టీ రామారావు అని టీడీపీ నేతలు కొనియాడారు. ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా నిలబెట్టిన ఎన్టీఆర్, ప్రజల వద్దకే పాలనతో ప్రజలకు చేరువయ్యారని కీర్తించారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అనేది ఎన్టీఆర్ సిద్ధాంతమని, ఆయన ఆశయసాధనకు నేటి యువత ముందుకురావాలని నేతలు పిలుపిచ్చారు. జిల్లావ్యాప్తంగా గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వాడవాడలా కార్యక్ర మాలతో తెలుగుతమ్ముళ్లు సందడి చేశారు. సభలు, సమావేశాలతోపాటు పలు చోట్ల రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్ర మాలకు నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించా రు. శిబిరాల్లో రక్తదానం చేసినవారికి నాయకులు ధ్రువీకర ణపత్రాలు అందజేశారు. గుంటూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన వర్ధంతి కార్యక్రమం జరిగింది. నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కార్యాలయంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంగళగిరి టీడీపీ కార్యాలయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రక్తదానం చేశారు. ఎన్టీఆర్ ట్రస్టు తరపున లోకేశ్‌కు సర్టిఫికెట్‌ను అందజేశారు.

# ప్రయాణానికి.. పాట్లే



- బస్సులన్నీ బెజవాడ సభకే
- ముఖ్యమంత్రి జగన్ సేవలో ఆర్టీసీ
- డిపోలకు లక్ష్యాలు నిర్దేశించి కేటాయింపు
- ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి 630 బస్సులు
- ఇక్కడవి సరిపడక తిరుపతి, నంద్యాల, నెల్లూరుల నుంచీ..

నరసరావుపేట, జనవరి 18: సంక్రాంతి ముగిసింది.. సెలవులు అయిపోయాయి.. సుదూర ప్రాంతాల నుంచి వచ్చి పండుగ సంబరాల్లో మునిగి తేలి స్వస్థలాకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే ప్రయాణాలకు సిద్ధమైన వారికి ఆర్టీసీ షాక్ ఇచ్చింది. శుక్రవారం విజయవాడలో జరిగే సీఎం జగన్ సభకు జనసమీకరణకు ఆర్టీసీ బస్సులను కేటాయించారు. దీంతో గురువారం మధ్యాహ్నం నుంచే డిపోల్లో సర్వీసులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. జనసమీకణకు బస్సులను వినియోగిస్తుండటంతో శుక్రవారం ప్రయాణికులు ఇక్కట్లు పడనున్నారు. వివిధ ప్రాంతాల నుంచి విజయవాడకు జనాన్ని తరలించేందుకు ప్రభుత్వ పెద్దలు అడిగిందే తడవుగా ఆర్టీసీ అధికారులు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 630 బస్సులు సిద్ధం చేశారు. గుం టూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల నుంచి పల్లెవెలుగు, ఎక్స్‌ ప్రెస్ సర్వీసులను తరలిస్తున్నారు. శుక్రవారమంతా బస్సు లు ఉండని కారణంగా పండుగకు సొంతూళ్లకు వెళ్లినవారు గమ్యస్థానాలకు చేరుకోడానికి ప్రయాణం నరక ప్రాయం కానున్నది. గుంటూరు-1, 2, పొన్నూరు, మంగళగిరి, తెనాలి డిపోల నుంచి 182 బస్సులను సిద్ధం చేస్తున్నారు. 122 ఇక్క డి బస్సులు కాగా మరో 60 బస్సులు తిరుపతి నుంచి తెప్పి స్తున్నట్లు అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లాలోని ఆరు డిపోల నుంచి 230 బస్సులను తరలిస్తున్నారు. ఇందులో పల్నాడు నుంచి 170 సర్వీసులు కాగా మరో 60 సర్వీసులు నంద్యాల నుంచి తెప్పిస్తున్నారు. బాపట్ల జిల్లాలో 220 బస్సులను సిద్ధం చేయగా ఇందులో నెల్లూరు, కాకినాడ నుంచి కూడా బస్సులు ఉన్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. బాపట్ల జిల్లా పరిధిలోని ఒక్కో నియోజకవర్గ పరిధిలోని గ్రామాలకు 38 బస్సులను కేటా యించారు. వేమూరు నియోజకవర్గం నుంచి 39 బస్సుల్లో జనాన్ని తరలించేందు కు నాయకులు ఏర్పాట్లు చేశారు. పల్నాడు జిల్లాలోని ఒక్కో నియోజకవర్గానికి 33 బస్సులను కేటాయించారు. ఆయా బస్సుల ద్వారా ఒక్కో నియోజవర్గం నుంచి 1419 మందిని తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. జన సమీకరణల ను ఎమ్మెల్యేలు పర్యవేక్షిస్తున్నారు. వినుకొండ నుంచి డ్వాక్రా మహిళలను విజయవాడకు బస్సుల్లో తరలించే బాధ్యత వెలుగు సిబ్బందికి కేటాయించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే సర్వీసులను గురువారం సాయంత్రానికి ఆయా ప్రాంతాలకు తరలించగా, స్థానిక డిపోల్లో ఉన్న సర్వీసులను శుక్రవారం ఉదయానికి నిర్ణీత ప్రాంతాలకు చేరుకునేలా సిబ్బందికి అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

### కండీషన్‌లో ఉండాలి.. మర్యాదగా వ్యవహరించాలి

విజయవాడ సభకు పంపించే సర్వీసులు మంచి కండీషన్‌లో ఉండాలని ఇప్పటికే గ్యారేజ్ సిబ్బందికి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. సభకు వచ్చే వారితో మర్యాదగా వ్యవహరించాలని ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఉండాలని ఆర్టీసీ పెద్దలు సిబ్బందికి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పండుగ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సర్వీసుల లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో అరకొరగా కండీషన్‌లో ఉన్న సర్వీసులను సభకు తరలించగా డొక్కు బస్సులను సామాన్య ప్రయాణికులకు అందుబాటులో ఉంచటం విమర్శలకు తావిస్తోంది. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు సగానికి పైగా సీఎం సభకు తరలిస్తే సామాన్య ప్రయాణికులు గంటల తరబడి అష్టకష్టాలు పడాల్సి వస్తుంది. కోసం అధికారులు కూడా హైరానా పడుతున్నారు.

### నేడు వాహనాల దారి మళ్లింపు ఇలా..

**గుంటూరు:** విజయవాడలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా శుక్రవారం విజయవాడ మార్గంలో వాహనాలు దారి మళ్లిస్తున్నట్లు గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ తెలిపారు. విగ్రహావిష్కరణ సభకు వెళ్లే, అత్యవసర వాహనాలకు ఈ మార్గంలో అనుమతి ఉంటుందన్నారు.

**బుడంపాడు జంక్షన్:** గుంటూరు నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలు బుడంపాడు జంక్షన్ వద్ద హైవే దిగి తెనాలి, వెల్లటూరు జంక్షన్, అవనిగడ్డ, హనుమాన్ జంక్షన్ మీదగా వెళ్లాలి.

**బోయపాలెం జంక్షన్:** బాపట్ల వైపు వెళ్లే వాహనాలు బోయపాలెం, ప్రత్తిపాడు మీదగా వెళ్లాలి. గుంటూరు నుంచి విజయవాడ వైపు వెళ్లే భారీ వాహనాలు బోయపాలెం వద్ద సర్వీస్ రోడ్డు పక్కన నిలుపుకోవాలి.

**హైదరాబాద్ వైపు:** గుంటూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను పేరేచర్ల జంక్షన్ నుంచి సత్తెనపల్లి, పిడుగురాళ్ల మీదగా వెళ్లాలి. విజయవాడ వైపు అనుమతిలేదు. చిలకలూరిపేట వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వారు గుంటూరు చుట్టుగుంట, పేరేచర్ల మీదగా వెళ్లాలి.

**మంగళగిరి వైపు:** మంగళగిరి నుంచి విజయవాడ వెళ్లే వాహనాలు రేవేంద్రపాడు జంక్షన్ మీదగా తెనాలి, పెనుమూడి ఫ్లై ఓవర్ మీదగా వెళ్లాలి.

### ప్రైవేటు వాహనాలు కూడా..

విజయవాడలో సీఎం జగన్ సభకు పలు ప్రైవేటు వాహనాలను కూడా తరలిస్తున్నారు. పోలీసు, రవాణా అధికారులకు లక్ష్యాలు ఇచ్చి మరీ వాహనాలను ఏర్పాటు చేయిస్తున్నారు. దాచేపల్లిలో పలు ప్రైవేటు స్కూల్స్, కళాశాలల యాజమాన్యానికి రవాణాశాఖ, వైసీపీ నేతలు బస్సులు ఏర్పాటు చేయాలని ఫోన్ చేసి ఆదేశించినట్లు తెలిసింది. విద్యా సంస్థలకు సెలవు ఉన్నందున బస్సులు ఏర్పాటు చేయాలని యాజమాన్యంపై ఒత్తిడి తెస్తున్నారు. మాచర్లలో రెండు వార్డులకు ఓ ప్రైవేటు స్కూల్ బస్సును ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అధికార పార్టీ నేతల సూచనలు, సలహాలు స్వీకరిస్తూ ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యంతో అధికారులు చర్చలు జరుపుతున్నారు. విజయవాడలో ముఖ్యమంత్రి పాల్గొనే సభకు 200 వాహనాలు సమకూర్చాలని తెనాలి రవాణా శాఖకు టార్గెట్ పెట్టారు. ఒక్కో విద్యా సంస్థ 5 నుంచి 10 వాహనాలు పంపాలని అధికారులు ఆదేశించారు. వాహనాలు పంపకపోతే ఫిట్‌నెస్, లైసెన్స్‌ల రెన్యూవల్, కెపాసిటీ అంశాల్లో ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాహనాలు పంపేందుకు యాజమాన్యాలు సిద్ధమైనట్లు సమాచారం.

# పంటలపై.. విషం

- రైతులపై బయోల పంజా
- నకిలీలతో కౌలు రైతులు దివాలా
- లేబుల్‌పై అడ్రస్‌లో కంపెనీలు కానరావు

గుంటూరు సిటీ, జనవరి 18: కోబ్రా అనేది భయంకరమైన విషం. అది తాకితే భూమి మీద నూకలు చెల్లుతాయి. ఇప్పుడు అదే పేరుతో చలామణి అవుతున్న బయో పురుగు మందులు కొన్ని పచ్చని పంటలను పాడుచేస్తున్నాయి. తయారీదారులు ఎవరో, ఎక్కడ ఉంటారో సరిగా తెలుసుకోకుండానే కొందరు ట్రేడర్లు వాటిని విక్రయించి కౌలు రైతులను నిలువునా ముంచేస్తున్నారు. కోబ్రా పేరుతో మార్కెట్‌లో ఉన్న బయో మందుకు బలైన రైతులు చివరకు వినియోగదారులు కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఈ నకిలీ బయో మందు విరివిగా అమ్మకాలు జరిగినట్లు సమాచారం. కోబ్రా అనేది ఒక ఉదాహరణ మాత్రమే. ఇటువంటి ఊరు.. పేరు లేని బయో మందులు ఎన్నో ఉన్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 25 వేల కోట్ల వరకు జరిగే వ్యవసాయ ఆధారిత వ్యాపారంలో పురుగుమందులది అగ్రభాగం. అందులో బయో మందుల పేరిట జరుగుతున్న భారీ మోసానికి అన్నదాతలు నిలువునా బలవుతున్నారు. ఇంత మోసం ప్రత్యేకంగా జరుగుతున్నా ఏ ఒక్క శాఖకు చీమైనా కుట్టినట్లు ఉండకపోవటం విచారకరం. పత్రికలలో వార్తలు వచ్చినప్పుడో.. కలెక్టర్లు మండిపడినపుడో హడావుడి చేస్తున్న వ్యవసాయ శాఖ ఆతర్వాత చేష్టలుడిగి చూస్తున్నదనే విమర్శలున్నాయి. కళ్ల ముందే నకిలీ పురుగు మందులకు రైతులు బలవుతున్నా అధికారులకు పట్టకపోవడం శోచనీయం. బయో మందులను విక్రయిస్తున్న చాలా కంపెనీలు లేబుళ్లపై ముద్రించే అడ్రస్‌కు వెళ్తే అక్కడ ఎవరూ ఉండటం లేదు. గుంటూరు జిల్లాకు వస్తున్న బయో పురుగు మందులు అన్నీ తెలంగాణ రాష్ట్రం నుంచి వస్తున్నాయి. అక్కడ ఆయా జిల్లాల్లో అవి తయారైనట్లు చెబుతున్నా వాస్తవంగా యూనిట్లు అక్కడ ఉండటం లేదు. మార్కెట్‌లో మంచి పేరు కలిగిన బ్రాండ్లను లక్ష్యం చేసుకుని రైతులను బుట్టలో పడేస్తున్నారు. నకిలీ మందులను బ్రాండెడ్ లేబుళ్లతో చలామణి చేస్తున్నారు. తెలంగాణ నుంచి కొన్ని బయో మందులను తీసుకువచ్చి వాటికి లోకల్ బ్రాండ్లను తగిలిస్తున్నారు. ఈ రీతిగా మందులు విక్రయాలు జరిపే వారికి లైసెన్సులు కూడా ఉండటం లేదు. ఎటువంటి శాస్త్రీయ ఫార్ములేషన్ లేకుండా బయో మందులు మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు.

### నాడు రైతు.. నేడు డ్రైవర్

పల్నాడుకు చెందిన కౌలు రైతు జరుగుల ఆంజనేయులు కంది పంటను సాగుచేశారు. పొలంలో కొట్టేందుకు కోబ్రా పేరుతో ఉన్న బయో మందును కొనుగోలు చేశారు. లీటరు రూ.2400 చొప్పున మొత్తం రూ.లక్షకు మందును కొన్నారు. మందును పంటకు కొట్టిన తర్వాత అది పూర్తిగా పాడవుతున్నట్లు గుర్తించారు. వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించారు. బయో మందు వల్లే పచ్చని పంట పాడైందని భావించి నష్టపరిహారం కోసం వినియోగదారుల కోర్టును ఆశ్రయించారు. కేసును విచారించిన న్యాయస్థానం, రైతుకు రూ.9.40లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఆ తర్వాత అసలు కథ మొదలైంది. బయోను విక్రయించిన ట్రేడర్ అసలు ఆ మందును ఎక్కడ తయారుచేశారో.. దాని యాజమాన్యం ఎక్కడ ఉంటుందో తనకు తెలియదని చేతులెత్తేశారు. వ్యాపారుల దగాతో నష్టపోయిన రైతు ప్రస్తుతం డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు.

ఆంజనేయులును నిలువునా ముంచిన కోబ్రా బయో మందు



## ధనుష్, నాగార్జున కలయికలో...



విలక్షణ నటుడు ధనుష్, టాలీవుడ్ మన్మథుడు అక్కినేని నాగార్జున కలయికలో ఓ భారీ మల్టీస్టారర్ రూపొందుతోంది. ఈ చిత్రానికి శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బేనర్స్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్‌రావు నిర్మిస్తున్నారు. సోనాలీ నారంగ్ సమర్పకులు. గురువారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా చిత్రీకరణ ప్రారంభించారు. ధనుష్‌పై కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: నికేత్ బొమ్మి. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

## అన్ని హంగులతో భైరవకోన

**సందీప్ కిషన్**



ఫిబ్రవరి 9న దెయ్యాలూ, భూతాలూ, మ్యాజిక్కు, మంచి హ్యూమర్, పాటలు, బోలెడంత యాక్షన్ ఉన్న చిత్రాన్ని ప్రేక్షకులు చూడబోతున్నారు. 'ఊరు పేరు భైరవకోన' చిత్రం ఇలా వాణిజ్య హంగులు, చక్కని వినోదంతో ముస్తాబైంది' అని సందీప్ కిషన్ అన్నారు. ఆయన కథానాయకుడిగా వీఐ ఆనంద్ దర్శకత్వం వహించిన చిత్రమిది. అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా నిర్మించారు. గురువారం చిత్రబృందం ట్రైలర్ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా సందీప్ కిషన్ మాట్లాడుతూ 'రెండున్నరేళ్ల పాటు బాధ్యతగా ఈ చిత్రం కోసం పని చేశాం. ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తాం. 'నిజమేనే చెబుతున్నా' పాటను ప్రేక్షకులు గొప్పగా ఆదరించారు' అని చెప్పారు. వీఐ ఆనంద్ మాట్లాడుతూ "ఊరు పేరు భైరవకోన' నా కెరీర్‌లో ఛాలెంజింగ్ ప్రాజెక్ట్. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని, ఎక్సయిట్‌మెంట్‌ను ఇస్తుంది' అని తెలిపారు. రాజేశ్ దండా మాట్లాడుతూ 'మంచి ప్రేమకథ, ఫాంటసీ, కామెడీ, యాక్షన్ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉన్నాయి' అని తెలిపారు.

## వారిద్దరికీ మా కుటుంబం ఎంతో రుణపడి ఉంటుంది

**- నందమూరి మోహనకృష్ణ**



ఎన్టీఆర్ మన మధ్య లేకపోయినా ఆయన ఆశీస్సులు ఎప్పుడూ మనతోనే ఉంటాయి. వజ్రాన్ని కూడా సాన పట్టాలి అలా 'మనదేశం' సినిమాలో నాన్నగారికి అవకాశం ఇచ్చి నటుడిగా మెరుగులు దిద్దిన దర్శకుడు ఎల్వీ ప్రసాద్‌గారికీ, నిర్మాత కృష్ణవేణిగారికి మా కుటుంబం ఎంతో రుణపడి ఉంటుంది' అన్నారు నందమూరి మోహనకృష్ణ. ఎన్టీఆర్ వర్థంతి సందర్భంగా ఆయన నటించిన తొలి చిత్రం 'మనదేశం' చిత్రం 75 వసంతాల వేడుకలు గురువారం హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో జరిగాయి. ఎన్టీఆర్ సెంటినరీ సెలబ్రేషన్స్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 'మనదేశం' చిత్ర నిర్మాత కృష్ణవేణి, దర్శకుడు ఎల్వీ ప్రసాద్ తనయుడు రమేశ్‌ప్రసాద్, ఆ చిత్రాన్ని పంపిణీ చేసిన పూర్ణా పిక్చర్స్ అధినేత విశ్వనాథ్‌లను సత్కరించారు. సెలబ్రేషన్స్ కమిటీ ఛైర్మన్ జనార్థన్ మాట్లాడుతూ 'నలభై ఏళ్ల తర్వాత దేశానికి ఎలాంటి అవసరాలు ఉంటాయో ఊహించి ముందే చెప్పిన గొప్ప దూరదృష్టి కలిగిన నాయకుడు ఎన్టీఆర్. నటుడిగా ఆయన గొప్పతనం గురించి ప్రపంచ ప్రజలందరికీ తెలుసు' అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ఆదిశేషగిరిరావు, నిర్మాతలమండలి కార్యదర్శి ప్రసన్నకుమార్, హైదరాబాద్ మింట్ తరఫున శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దిక్సూచి DIKSUCHI

# మానవ విసర్జక వ్యవస్థ

**ఏపీపీఎస్సీ ప్రత్యేకం: బయాలజీ**



### మూత్రం ఏర్పడే విధానం

మూత్రపిండంలో మూత్రం ఏర్పడే విధానాన్ని మూడు దశలుగా విభజించవచ్చు. అవి... సూక్ష్మ గాలనం, నాళికాయుత పునఃశోషణ, నాళికా స్రావం.

**సూక్ష్మగాలనం:** మొదటి దశలో రక్త నాళికాగుచ్ఛంలో ఉండే రక్తం వడపోతకు గురై బౌమన్స్ గుళికలోకి చేరుతుంది. ఈ విధానాన్నే సూక్ష్మగాలనం లేదా రక్తనాళికా గుచ్ఛగాలనం అంటారు. అభివాహి ధమనిక కలిగించే పీడనం వలన రక్త కేశ నాళికాగుచ్ఛంలోకి వడపోతకు గురైన రక్తం చేరుతుంది. గుచ్ఛగాలనం ద్వారా ఏర్పడిన ద్రవాన్ని గాలిత ద్రవం లేదా ప్రాథమిక మూత్రం అంటారు. ప్రాథమిక మూత్రంలో వ్యర్థ పదార్థాలు, పోషకపదార్థాలు, నీరు ఉంటాయి. ప్రాథమిక మూత్రం రసాయనికంగా రక్తంతో సమానం. దీనిలో కణాలు ఉండవు. ఆరోగ్యవంతమైన మానవుడిలో నిమిషానికి దాదాపు 125 మి.లీ. ప్రాథమిక మూత్రం ఏర్పడుతుంది.

**నాళికాయుత పునఃశోషణ:** దీనినే వరణాత్మక పునఃశోషణ అంటారు. ఈ దశ సమీపస్థ సంవళిత నాళికకు, వ్యాసారెక్టాకు మధ్య జరుగుతుంది. సమీపస్థ సంవళిత నాళికకు మరోపేరు పూర్వ సంవళిత నాళిక. వ్యాసారెక్టా అంటే నెఫ్రాన్ నాళిక చుట్టూ విస్తరించి ఉండే వల లాంటి రక్త కేశ నాళికల సమూహం. దీనిని పరినాళికా రక్త కేశ నాళికలు అంటారు. ప్రాథమిక మూత్రం సమీపస్థ సంవళిత నాళాన్ని చేరినప్పుడు 75 శాతం నీరు పునఃశోషణం చెందుతుంది. ప్రాథమిక మూత్రంలో ఉపయోగ పదార్థాలైన గ్లూకోజ్, అమైనో ఆమ్లాలు, పొటాషియం, కాల్షియం, సోడియం క్లోరైడ్ మొదలైనవి సమీపస్థ సంవళిత నుంచి వ్యాసారెక్టాలోకి శోషింపబడతాయి.

**నాళికా స్రావం:** ఈ దశ వ్యాసారెక్టాకు, దూరాగ్ర సంవళిత నాళానికి మధ్య జరుగుతుంది. సమీప సంవళిత నాళంలో పునఃశోషణ తరవాత మూత్రం హెన్లీశిక్యం ద్వారా దూరాగ్ర సంవళితనాళంలోకి చేరుతుంది. వ్యాసారెక్టా నుంచి దూరాగ్ర సంవళితనాళంలోకి ప్రవేశించిన పదార్థాలు యూరియా, యూరికామ్లం, క్రియాటిన్, క్రియాటినైన్, సోడియం, పొటాషియం, క్లోరైడ్, హైడ్రోజన్ అయాన్లు మూత్ర గాఢతను, pHను నియంత్రిస్తాయి. ఈ విధంగా అధిక గాఢత గల మూత్రం ఏర్పాటులో హెన్లీ శిక్యం, సంగ్రహణ నాళాలు ప్రధాన భూమికను పోషిస్తాయి. హెన్లీశిక్యం ప్రాం తంలో ఉన్న మూత్రం నుంచి 10 శాతం నీరు ద్రవాభిసరణ ద్వారా దానిని ఆవరించి ఉన్న కణజాలంలోకి శోషింపబడుతుంది. సంగ్రహణ నాళంలో వాసోప్రెస్సిన్ హార్మోన్ సహాయంతో నీటి పునఃశోషణ జరిగి మూత్రం అతి గాఢతను పొందుతుంది. గాఢతలో గరిష్ఠ స్థాయికి చేరిన ఈ ద్రవమే మూత్రం. రక్తం కంటే మూత్రం అధిక గాఢతలో ఉంటుంది.

> **మూత్ర పిండం మార్పిడి**
>
> దీర్ఘకాలికంగా కిడ్నీలు పనిచేయని వారికి మూత్రపిండ మార్పిడి ప్రక్రియను చేపడతారు. 1954లో చార్లెస్ హాప్‌నగెల్(అమెరికా) అనే వైద్యుడు మొట్ట మొదట మూత్ర పిండ మార్పిడికి రూపకల్పన చేశాడు. మనదేశంలో 1971 డిసెంబరు 1 వేలూరు(తమిళనాడు)లోని క్రిస్టియన్ మెడికల్ కళాశాలలో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేశారు.

### మూత్ర సంఘటన

ఆరోగ్యవంతమైన మానవుడు ప్రతి రోజూ 1 నుంచి 1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు. దీని తోపాటు 25 నుంచి 30 గ్రాముల యూరియా కూడా విసర్జితమవుతుంది. రక్తంలోని హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం కారణంగా మూత్రం పసుపు రంగులోకి మారుతుంది. యూరియా విచ్ఛి న్నం చెంది అమ్మోనియా ఏర్పడటం వలన మూత్రం మొదట ఆమ్లయుతంగా(pH=6.0) ఉన్నప్పటికీ క్రమంగా క్షారయుతంగా మారుతుంది. మూత్రంలో 96 శాతం నీరు, 2.5 శాతం కర్బన పదార్థాలు(ఆక్సలేట్స్, హార్మోన్స్, యూరియా, యూరికామ్లం, క్రియాటిన్, క్రియాటినైన్ నీటిలో కలిగే విటమిన్స్), 1.5% అకర్బన పదార్థాలు(అయోడిన్, మెగ్నీషియం, క్లోరైడ్, కాల్షియం, సోడియం, ఫాస్ఫేట్, సల్ఫేట్) మొదలైన పదార్థాలు ఉంటాయి. 24 గంటల మూత్ర పరీక్ష అంటే...ఒక వ్యక్తి నుంచి 24 గంటలలో సేకరించిన మొత్తం మూత్రంలో నుంచి 100-15 మి.లీ. మూత్రాన్ని నమూనాగా తీసుకొని పరీక్షిస్తారు. ప్రోటీన్లు అధికంగా తీసుకుంటే మూత్రంలో యూరియా అధికంగా, కార్బోహైడ్రేట్స్ అధికంగా తీసుకుంటే చక్కెరలు ఎక్కువగా ఉంటాయి.

### కృత్రిమ మూత్రపిండం

డాక్టర్ విలియం కాఫ్‌ను డయాలసిస్ పితామహుడిగా పిలుస్తారు. మానవుడి మూత్ర పిండాలు పనిచేయని స్థితిలో రక్తాన్ని వడపోయడానికి తోడ్పడే యంత్రమే కృత్రిమ మూత్రపిండం లేదా డయలైజర్. ఈ పద్ధతిని హీమోడయాలసిస్ అంటారు. ఈ ప్రక్రియలో రక్తాన్ని ధమని నుంచి తీసి సిర ద్వారా ఎక్కిస్తారు. దీనికి దాదాపు మూడు నుంచి ఆరు గంటల సమయం పడుతుంది. ఈ ప్రక్రియలోని డయలైజర్ పరికరంలో వడపోతకు అనుకూలంగా ఉండే సెల్లోఫేన్‌తో తయారైన గొట్టాలను వాడుతారు. హెపారిన్, ఆంటిహెపారిన్‌ను ఉపయోగిస్తారు. హెపారిన్ అనేది రక్తంలో యాంటికొయాగ్యులెంట్‌గా పనిచేస్తుంది. ఈ ప్రక్రియ యురేమియా వ్యాధిగ్రస్తులకు ఒక వరం లాంటిది. యూరేమియా అంటే మూత్ర పిండాలు సరిగా పనిచేయని వారి శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోయే దశ. ఈఎస్ఆర్‌డి(ఎండ్ స్టేజ్ రెనాల్ డిసీజ్) అంటే మూత్ర పిండాలు పనిచేయక పోవడమని అర్థం.



కె. నాగశేషులు
బయాలజీ ఫ్యాకల్టీ

## నిట్ సూరత్‌కల్‌లో ఎంబీఏ

సూరత్‌కల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కర్ణాటక (నిట్ కే) ఆధ్వర్యంలోని స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్- ఎంబీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇది రెండేళ్ల వ్యవధి గల ఫుల్ టైమ్ ప్రోగ్రామ్. ఇందులో నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. క్యాట్/మ్యాట్/గేట్ వ్యాలిడ్ స్కోర్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.


ఈ ప్రోగ్రామ్‌లో మొత్తం 80 సీట్లు ఉన్నాయి.

**అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ద్వితీయ శ్రేణి మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 3
- **వెబ్‌సైట్:** www.nitk.ac.in

**'దిక్సూచి' వెబ్ పేజీలో..**

సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/Qg6kumVలో చదవండి.














అధునాతన ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ ముఖేష్ త్రిపాఠి తదితరులు

## ఎయిమ్స్‌లో అధునాతన ల్యాబ్ ప్రారంభం

మంగళగిరిసిటీ, జనవరి 18: మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ క్లినికల్ మైక్రోబయాలజీ విభాగంలో ఇంటిగ్రేటెడ్ స్టివర్డ్ షిప్ పేరిట ఏర్పాటు చేసిన అధునాతన ల్యాబ్‌ను ఎయిమ్స్ డైరెక్టర్ అండ్ సీఈవో డాక్టర్ ముఖేష్ త్రిపాఠి గురువారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బెంచ్ టాప్ మ్యాట్రిక్స్ అసిస్టెడ్ లేజర్ డిసార్ప్షన్ ఐయోనైజేషన్-టైమ్ ఆఫ్ ఫ్లైట్ పరికరం ద్వారా క్లినికల్ మైక్రోబయాలజిస్టులు కొద్ది నిమిషాల్లోనే బ్యాక్టీరియా, నిర్దిష్ట శిలీంధ్రాలను గుర్తించేవీలు కలుగుతుందని, రోగనిర్ధారణలో భాగంగా వ్యాధి కారకాలను ముందస్తుగా గుర్తించి కచ్చితమైన యాంటీమైక్రోబయాల్ థెరపీని ప్రారంభించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. కార్ట్రిడ్జ్ ఆధారిత న్యూక్లియిక్ యాసిడ్ యాంప్లిఫికేషన్ టెస్టు పరికరం ద్వారా పల్మనరీ, అదనపు పల్మనరీ శాంపిల్స్‌లో టీబీ శాతాన్ని గుర్తించవచ్చని, సార్స్, హ్యూమన్ పాపిలోమా వైరస్, ఆర్ఎస్వీ, హెచ్ఐవీ, హెచ్‌బీవీ, హెచ్‌సీవీ తదితర వైరల్ లోడ్లకు సంబంధించి వైరల్ వ్యాధి కారకాలను గుర్తించడం దోహదపడుతుందన్నారు. రక్తపరీక్షల కోసం రూపొందించబడిన కెమిలుమినిసెన్స్ ఇమ్యూనోఅస్సె(క్లియా) పరికరంద్వారా గంటలో గరిష్ఠంగా 200 పరీక్షలను చేయవచ్చన్నారు. ఈపరికరం హెచ్ఐవీ, హెచ్‌బీవీ, హెచ్‌సీవీ, లెప్టోస్పిరోసిస్, వివిధ వ్యాధికారక ఏజెంట్లను గుర్తించి యాంటిజెన్, యాంటీబాడీస్ వంటి వివిధ సెరోలాజికల్ పరీక్షల నిమిత్తం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎయిమ్స్ క్లినికల్ మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ సుమిత్ రాయ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



మందడం శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న రైతులు

## రైతులకు అన్యాయం చేస్తే పుట్టగతులుండవు

- 1493వ రోజుకు చేరిన రైతుల ఆందోళనలు

తుళ్లూరు జనవరి 18: రాజధాని అమరావతి నిర్మాణం కోసం 33 వేల ఎకరాలు త్యాగం చేస్తే వైసీపీ ప్రభుత్వంలో అవమానాలు ఎదుర్కోవాల్సి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు గురువారం నాటికి 1493వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి పలువురు మాట్లాడుతూ.. అమరావతే రాష్ట్ర రాజధానిగా ఉంటుందని, బ్రహ్మాండంగా కడతామని ఎన్నికల ముందు చెప్పిన సీఎం జగన్‌రెడ్డి మాట తప్పాడన్నారు. అధికారంలోకి వచ్చి మూడు రాజధానులంటూ రైతులను మోసం చేశాడన్నారు. ఐదు కోట్ల మంది కోరుకునే అమరావతిని కాదనటం పెద్ద తప్పిదమన్నారు. మూడు ముక్కల ఆటకు ఎప్పుడైతే తెర తీశారో అప్పుడే రాష్ట్రం పతనం ప్రారంభమైందన్నారు. రాష్ట్ర నడి బొడ్డులో రూపుదిద్దుకుంటున్న అమరావతి రాజధానిని నిర్వీర్యం చేయటంతో మొత్తం ప్రగతి ఆగిపోయిందన్నారు. లక్షల కోట్ల రాష్ట్ర సంపదను ఆవిరి చేయాలనుకోవటం సీఎం జగన్‌రెడ్డి అవివేకమన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అమరావతిని అభివృద్ధిని కొనసాగించమని తీర్పు చెప్పినా లెక్క లేకుండా పాలకులు ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి అంటూ సాయంత్రం వేళ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలలో ఆందోళనలు కొనసాగాయి.


ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

**ఉద్యోగావకాశాలు**

→ Wanted Experienced Female Tele callers and Office boy for an educational consultancy in Lakshmipuram, Sal : 10 to 15K, Qul : Degree, for Cont : 99851 45353.
AAA-8454

**రియల్ ఎస్టేట్**

→ వినుకొండ టౌన్‌కి దగ్గరలో తెల్లబాడు ఊరి ప్రక్కనే సెంటు కేవలం 75,000, 16 సెంట్లు, 8 సెంట్లు ప్లాట్స్ కలవు. 30 అడుగుల రోడ్లు, చుట్టూ ప్రహరీ, సంప్ర॥ 9059440723
AJG-184037

→ కాజా, చిన్నకాకాని, కంతేరు, కొప్పురావూరు, నంబూరు, గుంటూరు, గోరంట్ల, మంగళగిరి, ఏపి రాజధాని పూలింగ్ ప్లాట్లు అమ్మదలచిన కొనదలచిన సంప్ర॥ మన్విత రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ, కె. శివకోటేశ్వరరావు, సెల్ : 90141 43118, 90631 80888.
AJG-184034

**గోల్డ్ ఫైనాన్స్**

→ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. క్యారెట్‌కు బెస్ట్ రేటు. స్పాట్ క్యాష్ సెల్: 77801 13535
AJB-181861

**బంగారం కొనబడును**

→ బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999
AJB-181857

**PLOT FOR SALE**

→ కమర్షియల్ ప్లాట్ గుంటూరు సిటీకి దగ్గర లాం నుండి తక్కెళపాడు వెళ్ళే 100 లింకుల రోడ్డుకు 1613 చ.గ. రూ. 6900/- కాంపౌండ్ వాల్ కలదు. W.F. 9959127356.
AJG-184036

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు, పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్నా, ఏదైనా నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు, మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్ - 97036 18725
గుంటూరు 2 టౌన్ - 99854 01056
తెనాలి - 99854 11202
నరసరావుపేట - 99854 11206
బాపట్ల - 99663 35084
పిడుగురాళ్ల - 93909 05725
మంగళగిరి - 93986 73618
అమరావతి - 95027 86195
పొన్నూరు - 97042 99094
రేపల్లె - 99854 12254
చిలకలూరిపేట - 99639 84109
వినుకొండ - 99662 50266
మాచర్ల - 88861 19952
సత్తెనపల్లి - 91103 23914
ప్రత్తిపాడు - 63004 34285
సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్


ముదిమిలోనూ..

# మమకారం!

- జీఎంసీలో 1964 బ్యాచ్ సమ్మేళనం
- 60 ఏళ్ల నాటి అనుబంధం..
- రూ.2 కోట్ల విరాళం ప్రకటించిన గోపాలరావు

గుంటూరు(మెడికల్),జనవరి18: వారిది అరవై ఏళ్ల అనుబంధం.. వారంతా గుంటూరు వైద్య కళాశాల 1964లో బ్యాచ్ పూర్వ విద్యార్థులు. వైద్య వృత్తి పూర్తిచేసి దేశ, విదేశాల్లో డాక్టర్లుగా స్థిరపడ్డారు. ప్రస్తుతం ముదిమిలోకి ప్రవేశించినా.. మాతృ విద్యాసంస్థ గుంటూరు మెడికల్‌కాలేజీపై ప్రేమ, అభిమానం అణువంతైనా తగ్గలేదు. సరిగ్గా అరవై ఏళ్లకు.. గురువారం వారంతా వైద్యకళాశాలలో మరోసారి కలుసుకున్నారు. పాత మిత్రులనుచూసి భావోద్వేగానికి గురయ్యారు. 'ఎంత కాలమైందిరా నిన్ను చూసి.. ఎలా ఉన్నావ్..' అంటూ ఆప్యాయంగా ఒకరినొకరు హత్తుకున్నారు. పూర్వవిద్యార్థులు, మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ తదితరులు రెండేళ్ల పాటు పాత మిత్రులను సంప్రదించి, తమ వైద్యవిద్య షష్టిపూర్తి సందర్భంగా మరోసారి జీఎంసీలో కలిసేందుకు కృషి చేశారు. ఆకృషి ఫలితమే గురువారంనాటి 1964వబ్యాచ్ సమ్మేళనం.



గుంటూరు వైద్య కళాశాల 1964వ బ్యాచ్ విద్యార్థులు



జీజీహెచ్‌లోని నాట్కో కేన్సర్ సెంటర్‌ను తిలకిస్తున్న పూర్వ విద్యార్థులు

**రూ.2 కోట్ల విరాళం....**

యలమంచిలి శివాజీ, రాయపాటి శ్రీనివాస్‌తో పాటు నాటి బ్యాచ్‌కు చెందిన ఉస్మానియా మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ కృష్ణంరాజు, శ్రీలంక నుంచి వచ్చిన ఉషా గుణవర్ధిణే, అమెరికా నుంచి వచ్చిన నిర్మల, బుచ్చిబాబు, వీవీ రమేష్‌బాబు, జనార్ధనరెడ్డి, అంజిరాజు, దండమూరి బాబు రాజేంద్రప్రసాద్, బీవీ సత్యనారాయణ, బేబీ జానకి, మణి తదితరులు ఈ వేడుకలకు హాజరయ్యారు. నాటి బ్యాచ్‌లో 150 మంది విద్యార్థులు ఉండగా, ఈ వేడుకలకు 40 మంది హాజరయ్యారు. కొందరు కాలధర్మం చెందారు. వారి జ్ఞాపకాలను వీరు నెమరువేసుకున్నారు. జీఎంసీ ప్రిన్సిపాల్ టీటీకే రెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్‌ను కలసి తమ బ్యాచ్ తరఫున ఏదైనా విరాళం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ వేడుకలకు హాజరు కాలేకపోయిన నాటి విద్యార్థి డాక్టర్ గోపాలరావు (హైదరాబాద్) తమ మాతృ విద్యాసంస్థకు రూ.2 కోట్ల విరాళం అందజేస్తానని సమాచారం పంపారు. కాగా పూర్వ విద్యార్థులు శుక్ర, శనివారాల్లో చీరాలలోని బీచ్‌లో సరదగా గడిపేందుకు వెడుతున్నారు.

## తండ్రి ఆచూకీపై ఆందోళన

- కుటుంబ సభ్యుల నిరసన



తిరుపతయ్య(ఫైల్)



తండ్రి అదృశ్యంపై విచారణ కోరుతున్న కుమారుడు రాజు

అమృతలూరు, జనవరి18: తన తండ్రి ఆచూకీ తెలియకపో వడంతో ఆ కుటుంబ సభ్యులు ఆందోళన బాట పట్టారు. వివరాల్లోకి వెళ్లితే మండల పరిధిలోని ఇంటూరు గ్రామానికి చెందిన బొలిమేర తిరుపతయ్యకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. తిరుపతయ్య గత ఏడాది అక్టోబరు నెల నుంచి కనబడటం లేదు. చిన్న కుమారుడు రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గత ఏడాది అక్టోబరు 3న గ్రామంలో చర్చి ప్రతిష్ఠా కార్యక్రమంలో తిరుపతయ్య పాల్గొన్నాడు. అనంతరం అదే గ్రామానికి చెందిన నటరాజ్ అనే వ్యక్తిని కలిసేందుకు వెళ్లాడు. అప్పటి నుంచి తన తండ్రి ఆచూకీ తెలియడంలేదని తెలిపారు. రోజులు గడుస్తున్నా తిరిగి రాకపోవడంతో గత ఏడాది డిసెంబరు నెలలో పోలీసులకు తెలిపారు. కాగా తన తండ్రిని గ్రామానికి చెందిన నటరాజ్ అనే వ్యక్తి హత్య చేసి మృతదేహంను మాయం చేసినట్లుగా కుమారులు అనుమానిస్తున్నారు. నటరాజ్ అనే వ్యక్తికి గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుల సహకారం ఉన్నట్లు ఆరోపిస్తున్నారు. ఇదే విషయాన్ని పోలీసులకు తెలిపారు. ఈ నేపథ్యంలో తన తండ్రిని హత్య చేసిన వ్యక్తితో పాటు, అతనికి సహకారం అందించిన వారిని అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ స్థానిక అంబేద్కర్ పార్కు వద్ద నిరసన తెలిపారు. గ్రామంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు.



స్వాధీనం చేసుకున్న నాటుసారా తయారీ పరికరాలతో పోలీసు అధికారులు

## 25 లీటర్ల సారా స్వాధీనం

- 2,500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం
- స్టువర్టుపురం ప్రాంతాల్లో పోలీసుల కార్డెన్ సర్చ్

బాపట్ల, జనవరి 18: మండలంలోని వెదుళ్ళపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం 50 మంది పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని చేపట్టారు. స్టువర్టుపురంలోని పెదగ్యాంగ్, చినబేతపూడి, వృక్షనగర్ తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. 25లీటర్ల నాటుసారాను, మూడు కేజీల కరక్కాయ స్వాధీనం చేసుకొని 2,500 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేశారు. ముగ్గురు అనుమానితులను పోలీసు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అడిషనల్ ఎస్పీ పీ.మహేష్ సూచనలతో డీఎస్పీ టి.వెంకటేశులు పర్యవేక్షణలో ట్రైనీ డీఎస్పీ విద్యశ్రీ, పట్టణ సీఐ యు.శ్రీనివాసులు, సెబ్ సీఐ ఎస్.శ్రీనివాసులు, వెదుళ్ళపల్లి, బాపట్ల, చందోలు ఎస్సైలు, సెబ్ ఎస్సైలు దాడులు నిర్వహించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ ఎవరైన అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా, ఎవరైనా చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని



నిషేధిత సిగరెట్లును స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు

## నిషేధిత సిగరెట్లు స్వాధీనం

గుంటూరు(తూర్పు), జనవరి18: బెంగళూరు నుంచి గుంటూరుకు అక్రమంగా తరలించి నిల్వచేసిన రూ.10.80 లక్షల విలువ చేసే నిషేధిత, హానికర సిగరెట్లను గురువారం విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పాతగుంటూరు పరిధిలో ఓ ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో నిర్వహించిన తనిఖీల్లో గోల్డ్‌స్టాన్ అనే కంపెనీకి చెందిన దాదాపు 22 వేల ప్యాకెట్ల నకిలీ సిగరెట్లను అధికారులు గుర్తించారు. విచారణలో తెనాలి, నరసరావుపేటకు చెందిన సాయిరాం, మహేశ్‌బాబు అనే ఇద్దరు వ్యక్తులు నిల్వ చేస్తున్నట్టు అధికారులు కనుగొన్నారు. నిందితులపై విజిలెన్స్ అధికారులు స్థానిక పోలీసు స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు చేసారు. తనిఖీల్లో విజిలెన్స్ అధికా రులు శ్రీహరిరావు, ఏఎస్ శ్రీనివాసులరెడ్డి, పాత గుంటూరు పోలీసులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు సస్పెన్షన్

- బాలికపై అత్యాచార ఘటనలో విద్యాశాఖ చర్యలు

పిడుగురాళ్ళ, జనవరి 18: పిడుగురాళ్ల మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఉపాధ్యాయుడు షేక్ ఆదాంషఫీవుల్లాను జిల్లా విద్యాశాఖ అధికారి కే. శామ్యూల్ సస్పెండ్ చేసినట్లు పిడుగురాళ్ల ఎంఈవో ఒంగోలు రాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న షేక్ ఆదాంషఫీవుల్లా ఆ పాఠశాలకు వెళుతున్న పదేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈఘటనలో నిందితుడైన షేక్ ఆదాంషఫీవుల్లాను సస్పెండ్ చేస్తూ క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు ఎంఈవో ఒంగోలు రాజు తెలిపారు.



ఆందోళన చేస్తున్న మహిళలు

## రజకుల స్థలం వైసీపీ నేతల కబ్జా

- చర్యలు తీసుకోవాలని మహిళల ధర్నా
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

నరసరావుపేట, జనవరి 18 : అధికారం అండతో వైసీపీ నేతలు అక్రమాలకు తెగబడుతున్నారు. ప్రభుత్వం స్థలాలతో ఆగక ఒక సామాజిక వర్గం వృత్తి కోసం కేటాయించిన స్థలాన్ని వదల లేదు. కోట్ల రూపాలయ విలువైన స్థలాన్ని అక్రమార్కులు కబ్జా చేశారు. మునిసిపల్, రెవిన్యూ అధికారులకు బాధితులు ఫిర్యాదు చేసినా స్పందించిన దాఖలాలు లేవు. కబ్జాదారులకు అధికార పార్టీ నేతల అండదండలు ఉండటంతో చర్యలు తీసుకోకుండా అధికారులు మిన్నకుంటున్నారు. బరంపేటలో ఇటీవల ప్రభుత్వ స్థలాన్ని వైసీపీ నేతలు కబ్జా చేస్తుండగా స్థానికులు అడ్డుకున్నారు. బరంపేటలోని మరో స్థలాన్ని కబ్జా చేయడాన్ని మహిళలు అడ్డుకున్నారు. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని గురువారం ధర్నాచేశారు. బరంపేటలోని అర్బన్ హెల్త్ సెంటర్ సమీపంలో రజకుల కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలంపై వైసీపీ నేతలు కన్నేశారు. ఆ స్థలాన్ని కబ్జా చేశారు. తమ స్థలం కబ్జా చేయడంపై రజక సామాజిక వర్గం మహిళలు ఆందోళన వక్తంచేశారు. స్థలం వద్దే ఆందోళనకు దిగారు. కబ్జాదారుల పేర్లను కూడా అధికారులకు అందజేశారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ సామాజిక వర్గానికి కేటాయిం చిన స్థలాన్ని తమకు అప్పగించాలని విజ్ఞప్తిచేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్లినా న్యాయం చేయలేదని, స్థలం కబ్జా చేసింది వైసీపీవారు కావడంతో పట్టించుకోవడంలేదన్నారు. స్థలాన్ని కబ్జాదారుల చెరనుంచి విడిపించాలని, సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోకుంటే ఆందోళనల చేస్తామని హెచ్చరించారు.

## పుట్టిన తేదీ మార్పుకు ఆధార్ చెల్లదు

గుంటూరు సిటీ, జనవరి18: ఉద్యోగుల పుట్టిన తేదీని మార్చడానికి ఆధార్, ఈ-ఆధార్ పత్రం చెల్లుబాటు కాదని గుంటూరు రీజనల్ పీఎఫ్ కమిషనర్ ఇంద్రనీల్ ఘోష్ స్పష్టంచేశారు. గురువారం ఆయన ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులు, యజమానులు, లబ్ధిదారులు ఈమార్పులు గమనించాలని ఇంద్రనీల్ ఘోష్ సూచించారు.

# ఘాట్ రోడ్డు నిర్మాణంపై గొప్పలు

- ప్రజావేదికలో బట్టబయలు

వినుకొండటౌన్, జనవరి18: పట్టణంలోని కొండపై వేంచేసిన గంగా పార్వతీసమేత రామలింగేశ్వరస్వామి ఘాట్‌రోడ్డు నిర్మాణానికి సొంత నిధులతో పనిచేస్తున్నట్లు ప్రజాప్రతినిధులు ఇప్పటివరకు గొప్పలు చెప్పుకొన్నారు. కానీ అవన్నీ ఒట్టి మాటలే అని ప్రజావేదికలో తేటతెల్లమైంది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం 2022-23 సంవత్సరానికి 15వ జాతీయ ఉపాధి హామీ సామాజిక తనిఖీ కార్యక్రమంపై ప్రజావేదికను నిర్వహించారు. కార్యక్రమంలో రామలింగేశ్వరస్వామి ఆలయానికి ఘాట్‌రోడ్డు నిర్మాణానికి రూ.1,66,84,670 చెల్లించినట్లు ఎస్ఆర్‌పీ బుజ్జి వెల్లడించారు. వర్క్ ఐడీ నెం.7759012080026తో రూ.40లక్షలు ఎస్టిమేట్స్ తయారు చేయగా రోడ్ల నిర్మాణానికి మొదటి విడతగా రూ.20,90,989, వర్క్ ఐడీ నెం.27లో రూ.26,64,741లు, వర్క్ ఐడీ నెం.28లో రూ.12,47,611, వర్క్‌ఐడీ నెం.29లో రూ.11,91,798, వర్క్ ఐడీ నెం.30లో రూ.11,67,246, 31లో రూ.4,30,313, ఐడీ నెం.32లో రూ.528913, 33లో రూ.587971, 34లో రూ.695571, 35లో రూ.620727, 36లో రూ.2,40,347, 41లో రూ.17,68,712, 42లో రూ.1354351, 43లో రూ.20,98,380.. ఈ మొత్తం 2021 నవంబరు 12వ తేదీన వెంకుపాలెం పంచాయతీ నుంచి వినుకొండ కొండపై నూతనంగా నిర్మిస్తున్న 2.5 కిలోమీటర్ల ఘాట్ రోడ్డుకు నిధులు చెల్లించినట్లు సోషల్ ఆడిట్‌లో వెలుగు చూసింది. కాగా.. ఇప్పటివరకు తమ సొంత నిధులతో కొండ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని గొప్పలు చెప్పడం ఎంతవరకు సమంజసం అని పలువురు చర్చించుకుంటున్నారు.



కొండపై వేంచేసి ఉన్న రామలింగేశ్వరస్వామి దేవాలయం

# వేటు తప్పదా..?

- ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఎన్నికల సంఘం సీరియస్
- తాజా చర్యలతో జిల్లా యంత్రాంగంలో ఉలికిపాటు
- ఫాం7ల దుర్వినియోగం విషయంలో ప్రత్యేక దృష్టి
- సహకరించిన సిబ్బంది.. ఇతరత్రా అంశాలపై ఈసీ ఆరా

బాపట్ల, జనవరి18(ఆంధ్రజ్యోతి): అధికారపార్టీ నేతలే కదా చెబుతోంది.. వారు చెప్పినట్లు చేసేద్దాం.. ఏమవుతుందిలే అనే ధీమాతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పాలకపార్టీకి కొమ్ముకాసిన యంత్రాంగంలో ప్రస్తుతం వణుకు మొదలైంది. తాజాగా ఓ ఐఏఎస్ అధికారిపై సస్పెన్షన్ కొరడాను ఈసీ ఝుళిపించడంతో ఇక్కడ కొమ్ముకాసిన సిబ్బంది, అధికారుల్లో ఆందోళన మొదలైంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అక్రమాలపై పర్చూరు నియోజకవర్గంలో ఇబ్బడిముబ్బడిగా ఫిర్యాదులు ఈసీకి అందాయి. ఇంతేకాకుండా ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా అవకతవకలు బయటపడ్డాయి. అధికారపార్టీ నేతలు బీఎల్‌వోలతో సంభాషణ ఆడియోలు, వాట్సాప్ చాట్ స్క్రీన్‌చాట్‌లు వెలుగుచూశాయి. వీటన్నింటిపై జిల్లా అధికారులకు టీడీపీతో పాటు ఇతర విపక్షాలు ఫిర్యాదు చేస్తూనే వస్తున్నాయి. ఇక టీడీపీ రాష్ట్రస్థాయి నాయకులు సవరణ జాబితాలో వెలుగుచూసిన అవకతవకలను పలుమార్లు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. టీడీపీ ఇచ్చిన ఫిర్యాదులతో పాటు జాబితాలో వెలుగుచూసిన అక్రమాలపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టిసారించి విధి నిర్వహణలో అలసత్వం వహించడంతో పాటు ఉద్దేశపూర్వకంగా తప్పిదాలకు పాల్పడింది ఎవరనే కోణాల్లో విచారణ చేస్తున్నట్లు సమాచారం. తుది ప్రచురణ ఈనెల 22న విడుదల కానుండడంతో ఈలోపుగానే కొంత మంది యంత్రాంగంపై ఈసీ వేటు వేయనున్నట్లు సమాచారం.

**తొలి నుంచి హెచ్చరిస్తున్నా...**

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలోని లోటుపాట్లను కేంద్ర ఎన్నికల సంఘం చాలా సీరియస్‌గా తీసుకుంటుందని, కనుక ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా పూర్తి పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముగించాలని సంబంధింత సిబ్బందికి తొలినుంచి హెచ్చరికలు అందుతూనే ఉన్నాయి. పాలకపార్టీ నేతల నుంచి ఎంత ఒత్తిడి ఎదురైనా తట్టుకుని కొంత మంది నిబద్ధత పాటిస్తే, మరి కొంతమంది మాత్రం అత్యుత్సాహంగా అధికారపార్టీ నేతలు అడిగిందే తడవుగా వారు చెప్పినట్లు సవరణ ప్రక్రియను పూర్తి చేశారనే విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం వారంతా ఈసీ ఏం చర్యలు తీసుకుంటుందనే ఆందోళనలో ఉన్నారు.

**లెక్కలేనన్ని అవకతవకలు... ఫిర్యాదులు..**

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ మొదలైన దగ్గర నుంచి పెద్దసంఖ్యలో అవకతవకలు ఇటు పర్చూరుతో పాటు అటు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా వెలుగుచూశాయి. గుంటూరులో కొత్తగా ఇన్‌చార్జిగా వచ్చిన మహిళా నేత ఒకరు తప్పుడు చిరునామాతో ఓటు హక్కు పొందిన బాగోతం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. అదే విధంగా యంత్రాంగంతో కీలకనేత ఒకరు సవరణ ప్రక్రియకు సంబంధించిన వాట్సాప్ చాట్ స్క్రీన్ షాట్ కూడా ఉమ్మడి గుంటూరు పరిధిలోనే బయటపడింది. ఓ ప్రజాప్రతినిధి ఏకంగా బీఎల్‌వోతో తమకు అనుకూలంగా లేని వారి ఓట్లు తొలగించాలంటూ హుకుం జారీ చేస్తున్న ఆడియో సందేశం కూడా ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే వెలుగుచూసింది.

**ఇక పర్చూరులో అయితే నిత్యం..**

బాపట్లజిల్లా పరిధిలోని పర్చూరు నియోజకవర్గంలో ఫాం7కు సంబంధించిన దుర్వినియోగం రాష్ట్రవ్యాప్తంగా వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. ఇక్కడ ఫాం7లను గంపగుత్తగా పాలకపార్టీ నేతలు దరఖాస్తు చేయడంలో కొంతమంది రెవెన్యూ సిబ్బంది సహకారం కూడా లభించింది. దీంతో వారు ఇష్టారీతిన ఫాం7లు నమోదు చేసి మొత్తం ప్రక్రియనే తప్పుదారి పట్టించే దుస్సాహసానికి ఒడిగట్టారు.

**తుది ప్రచురణకు ముందే చర్యలు..**

ఓటర్ల జాబితా ఫైనల్ పబ్లికేషన్ ఈ నెల 22న జరగనుంది. దానికంటే ముందే ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు, పర్చూరు నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఉదాసీనంగా ఉన్న ముగ్గురు రెవెన్యూ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడనుందని తెలుస్తోంది. ముఖ్యంగా ఈసీకి అందిన ఫిర్యాదుల్లో ఈ ముగ్గురిపై సాక్ష్యాధారాలతో టీడీపీ అందించడంతో వారిపై చర్యలకు ఈసీ సిఫారసు చేసిందని రెండుమూడు రోజుల్లో వారిపై వేటు పడనుందనే ప్రచారం జోరుగా సాగుతోంది.

**అన్నింటిపై ఈసీ దృష్టి..**

జాబితాలో అవకవతకలతో పాటు అందిన ఫిర్యాదులపై జిల్లా అధికారులు ఏం చర్యలు తీసుకున్నారు అనే దానిపై కూడా ఈసీ కసరత్తు చేస్తోంది. దానిలో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి దాదాపు 20కు పైగా ఫిర్యాదులు జిల్లా అధికారులకు అందాయని వాటిపై చేసిన విచారణ ఏమిటి.. తీసుకున్న చర్యలేంటి అనే కోణంలో కూడా ఈసీ ఆరాతీసినట్లు తెలుస్తోంది.

**కేసులపై కదలిక ఏంటి..?**

పర్చూరు నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలకు సంబంధించి ఇప్పటికే ముగ్గురు ఎస్సైలు, ఓ సీఐపై సస్పెన్షన్ వేటు పడిన సంగతి తెలిసిందే. వీరితో పాటు బీఎల్‌వోలుగా విధులు నిర్వహిస్తున్న తొమ్మిది మంది సచివాలయ మహిళా పోలీసులకు మెమోలు కూడా గతంలోనే పోలీస్ శాఖ జారీచేసింది. ఇక ఫాం7 ల దుర్వినియోగం విషయంలో దాదాపు 48 మందిపై పోలీసులు కేసులు పెట్టగా ఇందులో 22 మందిపై పర్చూరు ఈఆర్‌వో ఫిర్యాదుతో పెట్టినవికాగా, మిగిలినవారిపై ఖాకీలే కేసులు పెట్టడం గమనార్హం. వీరిపై నమోదుచేసిన కేసుల విషయంలో పురోగతి ఏంటన్న ఆయా కోణాల్లో ఈసీ విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.

## రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని మృతదేహం

వినుకొండ, జనవరి 18: పట్టణంలోని ఏనుగుపాలెం రైల్వేట్రాక్ సమీపంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం వెలుగు చూసింది. మృతుని శరీరంపై ఎరుపు రంగు టీషర్ట్, కోటు ధరించి పేరేచర్ల నుంచి వినుకొండకు టికెట్ కలిగి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గుర్తించినవారు నరసరావుపేట రైల్వే పోలీసులను సంప్రదించాలని రైల్వే ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు తెలిపారు.

## కొమ్మమూరు కాలువలో మృతదేహం లభ్యం

తెనాలి రూరల్, జనవరి 18: మండలంలోని సంగం జాగర్లమూడి సంగమేశ్వర స్వామిఆలయం వద్ద కొమ్మమూరు కాలువలో గుర్తుతెలియని మృతదేహాన్ని రైతులు గురువారం గుర్తించారు. రూరల్ పోలీసుల కథనం మేరకు.. ప్యాంట్,షర్టు ధరించిన 50ఏళ్ల వయస్సు గల వ్యక్తి మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. దీనిపై కేసునమోదు చేసి మృతదేహాన్ని తెనాలి జీజీహెచ్ మార్చురీకి తరలించినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

**నెక్ సూచించిన కోడిగుడ్ల ధర**

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

**బ్రాయిలర్ ధరలు**

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 111, 119, 130 |
| చికెన్ విత్ స్కిన్ | 210.00 |
| చికెన్ స్కిన్ లెస్ | 220.00 |

## 78,137 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): గుంటూరు మిర్చియార్డుకు (గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ) గురువారం రైతులు 1,03,408 టిక్కీలను విక్రయానికి తీసుకురాగా వాటిల్లో 90,720 అమ్మకాలు జరిగాయి. ఇంకాయార్డులో 51,101 మిర్చిటిక్కీలు నిల్వవున్నట్లు మార్కెటింగ్ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**మిర్చి వెరైటీల ధరలు ఇలా...**

| వెరైటీ | కనిష్ఠధర | గరిష్ఠధర | వెరైటీ | కనిష్ఠధర | గరిష్ఠధర |
|---|---|---|---|---|---|
| **నాన్ ఏసీ కామన్ వెరైటీ** | | | **ఏసీ కామన్ వెరైటీ** | | |
| 334 | 8500 | 20000 | 334 | 17000 | 19500 |
| నెంబరు. 5 | 14500 | 18000 | నెంబరు. 5 | – | – |
| 273 | 10500 | 18000 | 273 | – | – |
| 341 | 9000 | 19500 | 341 | – | – |
| 4884 | 13000 | 16500 | 4884 | – | – |
| సూపర్ 10 | 17200 | 17200 | సూపర్ 10 | – | – |
| **నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ** | | | **ఏసీ స్పెషల్ వెరైటీ** | | |
| తేజ | 8000 | 21000 | తేజ | – | – |
| బ్యాడిగి | 10000 | 18500 | బ్యాడిగి | 11000 | 11000 |
| దేవనూరు డీలక్స్ | 10000 | 17000 | దేవనూరు డీలక్స్ | – | – |
| తెల్లకాయలు | 5000 | 12500 | తెల్లకాయలు | 6000 | 10000 |

# పల్నాడు వార్తలు

మాచర్ల • గురజాల • సత్తెనపల్లి • పెదకూరపాడు

## దేశం గర్వించదగ్గ వ్యక్తి ఎన్టీఆర్

● మాజీ ఎమ్మెల్యే యరపతినేని



ఎన్టీఆర్ ప్రతిమకు నివాళులర్పిస్తున్న యరపతినేని

పిడుగురాళ్ల, జనవరి 18 : భారతదేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి నందమూరి తారకరామారావు అని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గుంటూరులోని ఆయన నివాసంలో గురువారం ఎన్‌టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ భారతదేశంలో వున్న అన్ని రాజకీయ పార్టీల నేతలు కూడా ఎన్‌టి రామారావు ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలనే ప్రవేశపెట్టడం జరిగిందని, పార్టీలు వేరైనా ఎన్టీఆర్‌ను అభిమానించే వారిలో అన్నిపార్టీల నేతలు ఉన్నారన్నారు.

● దాచేపల్లి, జనవరి 18 : ఎన్‌టీఆర్ పేరు చెప్పగానే ప్రతి ఒక్కరికి గుర్తొచ్చేది తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటే మహనీయుడుగా ప్రజలు గుర్తు తెచ్చుకుంటారని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు సాయినిఖిల్ అన్నారు. గురువారం దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. తొలుత దాచేపల్లి దక్షణగడ్డలో ఏర్పాటు చేసిన సభలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి నిఖిల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిఖిల్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడుతుందని, యరపతినేని శ్రీనివాసరావు నాయకత్వంలో నియోజకవర్గంలో మరింత అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నారాయణపురంలోని పార్టీ కార్యాలయంలో, నడికూడి రైల్వేస్టేషన్ రోడ్డులో, నడికూడి, కేశానుపల్లి, తక్కెళ్లపాడు, మాదినపాడు, పెదగార్లపాడు, రామాపురం, శ్రీనగర్, ముత్యాలం పాడు, తదితర గ్రామాలలోని ఎన్‌టీఆర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాలలో జాతీయ క్రమశిక్షణా కమిటీ సభ్యులు గంటుపల్లి నాగేశ్వరరావు, తంగెళ్ల శ్రీనివాస రావు, బెల్లంకొండ భద్రి, వేముల తిరుమలకుమార్, చింతపల్లి హసన్ అహ్మద్, నర్రా పుల్లయ్య, అక్కిన పల్లి బాలయ్య, బుర్రి కొండలు, కూరాకుల నాగేశ్వరరావు, రుద్రాల అచ్చారావు, చికెన్ జాని, సొసైటీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



గురజాలలో ఎన్టీఆర్ వర్ధంతిలో పాల్గొన్న యరపతినేని నిఖిల్

● గురజాలటౌన్, జనవరి 18: స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్ హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని లక్ష్మీటాకీస్ సెంటర్లో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతిలోనూ నిఖిల్ పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఎన్టీఆర్ వర్ధంతి జరిపారు. కార్యక్రమం లో మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, కౌన్సిలర్లు నేలవల్లి బొల్లయ్య, చాగంటి శ్రీను, కొట్టే శ్రీను, శరమాళ్ల హనుమంతురావు, ఎస్టీ నేతలు రాంబాబు, కత్తి ప్రసంగి, దావీదు, జనసేన నేతలు బడిదెల శ్రీనివాసరావు, ఉప్పిడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోనే బీసీలకు గుర్తింపు : కన్నా

సత్తెనపల్లి, జనవరి 18 : బీసీలకు టీడీపీ సముచిత స్థానం కల్పించిందని టీడీపీ సత్తెనపల్లి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని ధూళిపాళ్ళలో గురువారం రాత్రి జయహో బీసీ మండల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న కన్నా మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. జయహో బీసీ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమం లో రాష్ట్ర టీడీపీ నేతలు గుంటుపల్లి నాగేశ్వరరావు, మద్దిరాల గంగాధర్, జనసేన నియోజక వర్గ సమన్వయ కర్త బొర్రా వెంకట అప్పారావు, నాయకులు తాళ్ళ వెంకటేష్ యాదవ్, బత్తుల ఆదినారాయణ, బత్తుల వెంకట స్వామి, ముప్పన వెంకటేశ్వర్లు, ఆళ్ళ అమరేశ్వరరావు, పూజల వెంకట కోటయ్య, పల్లపాటి పెద్దిరాజు, తొరటి వెంకటరావు, ఎన్ నసింహారావు, రాఘవ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి కన్నా, బొర్రా వెంకట అప్పారావులు, టీడీపీ, జనసేన నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని కట్టమూరులో కూడా ఎన్‌టీఆర్ వర్ధంతిని మందడి కాళి ప్రసాదు, కట్టమూరి పున్నారావు ఆధ్వర్యంలో టీడీపీ నేతలు నిర్వహించారు.


**బహిరంగ ప్రకటన**

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, చిలకలూరిపేట బ్రాంచ్ వారి సూచనలు పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా... షేక్ జానీబాషా గారి కుమారుడు షేక్ మహబూబ్ సుభాని మరియు షేక్ ఖాజావలి గారి కుమారుడు షేక్ మహబూబ్ బాషా గార్ల ఆస్తిని తనఖా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లెయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లెయిములు రానిచో మా క్లయింట్ సదరు షేక్ మహబూబ్ బాషా గారికి ఋణం మంజూరు చేయును. షెడ్యూలు: నరసరావుపేట రి.డి. లో సబ్ డి.లో చేరిన గుంటూరు జిల్లా, నరసరావుపేట మండలం, యల్లమంద రెవెన్యూ లింగంగుంట్లపాలెం గ్రామ పంచాయితీకి చెందినట్టి యల్లమంద గ్రామం తాలూకు మీకు విక్రయించిన ఆస్తి వివరం. యల్లమంద గ్రామ డి.నెం. 442బి-సి రు. య.2-12లలోని య.1-16లు మరియు డి.నెం. 442బి-ఎ రు. య.3-93లలోని య.0-25లు మొత్తం య. 1-41లు భూమిలో "శ్రీ కోటేశ్వర టౌన్ షిప్" అను పేరు గల ప్లాట్లలోని ప్లాటు నెం. 42కు గల విక్రయ భూ స్థలముకు హద్దులు తూర్పు : ఉ. 25అ వెడల్పు గల రోడ్డు హద్దు ఉ.40లు, దక్షిణం : ప్లాటు నెం. 43కు గల స్థలం హద్దు ఉ. 42లు, పడమర : నా తాలూకు మిగిలిన భూమి హద్దు ఉ.40లు, ఉత్తరం : ఉ. 25అ వెడల్పు గల రోడ్డు హద్దు ఉ. 42లు, ఈ హద్దుల మధ్య చ.గ. 186-66లకు సరియగు చ.మీ. 156-04లు భూ స్థలమున్నూ. DOC NO: 6565/2017, S.R.O. నరసరావుపేట.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914



**బహిరంగ ప్రకటన**

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, చిలకలూరిపేట బ్రాంచ్ వారి సూచనలు పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా... అంబటి రాములు గారి భార్య అంబటి కమల గారి ఆస్తిని తనఖా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లెయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లెయిములు రానిచో మా క్లయింట్ సదరు అంబటి రాములు గారికి ఋణం మంజూరు చేయును. షెడ్యూలు: నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు, వినుకొండ సబ్ డిస్ట్రిక్టు, గుంటూరు జిల్లా, శావల్యాపురం మండలం, వేల్పూరు గ్రామ పంచాయితీకి చెందినట్టి, ఆ గ్రామం తాలూకు నాకు సమస్త హక్కులు గల మీకు విక్రయించిన ఆస్తి వివరం వేల్పూరు గ్రామ డి.నెం. 253-1రు య1-39లు మింజుమలై నాకు హక్కులు గల య 0-70లలో మీకు విక్రయించిన భూ స్థలముకు హద్దులు తూర్పు : యా సెంటులోని నా తాలూకు మిగిలిన భూమి హద్దు లిం.97లు, దక్షిణం : రోడ్డు హద్దు లిం. 103లు, పడమర : యలవర్తి కిష్టయ్య గారి ఆస్తి హద్దు లిం. 97లు, ఉత్తరం : మండే కోటి వగైరాల ఆస్తి హద్దు లిం. 104లు, ఈ నాలుగు హద్దుల మధ్య గల య 0-10లు 39 లింకులు లేక చ.గ. 486లకు సరియగు చ.మీ. 406-34ల భూ స్థలమున్నూ. DOC NO: 24986/2021, S.R.O. నరసరావుపేట.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914



**బహిరంగ ప్రకటన**

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, గుంటూరు-1 బ్రాంచ్ వారి సూచనలు పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా... మూటిరెడ్డి లక్ష్మీ ప్రభాకర్ గారి భార్య మూటిరెడ్డి జల్లి రాణి ప్రభాకర్ ఉరఫ్ మూటిరెడ్డి జల్లిరాణి గారి ఆస్తిని తనఖా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లెయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లెయిములు రానిచో మా క్లయింట్ సదరు మూటిరెడ్డి జల్లి రాణి ప్రభాకర్ ఉరఫ్ మూటిరెడ్డి జల్లిరాణి గారికి ఋణం మంజూరు చేయును. ఒప్పు షెడ్యూలు: గుంటూరు డి. గుంటూరు సబ్‌డి, ప్రస్తుతం కొరిటెపాడు సబ్‌డి, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరి టౌన్ సర్వే కాయిలుపంటి యస్.వి.యస్.కాలనీ లోకాలిటీకి చెందిన కొరిటెపాడు గ్రామ డి.నెం. 249/బి రు. య. 2-26 సెంట్లు మింజుమలై చ.గ. 1166-98లు స్థలము యందులోని ఫస్ట్‌గ్రౌండ్ ఆస్తికి (షెడ్యూలు-ఎ) హద్దులు తూర్పు : రోడ్డు హద్దు అ. 122లు, దక్షిణం : షేక్ కల్యాన్‌బీబీ, గంజి మస్తాన్ గార్ల ఆస్తి హద్దు అ. 95లు, పడమర : తిరుమలశెట్టి సుబ్బారావు వగైరాల ఆస్తి హద్దు అ.17లు, ఉత్తరం : మంజులారి భువనేశ్వరి వగైరాల ఆస్తి హద్దు అ. 17లు, తిరిగి పడమర : మంజులారి భువనేశ్వరి వగైరాల ఆస్తి హద్దు అ. 41-9లు, తిరిగి ఉత్తరం : అచంట సూర్యనారాయణ గారి ఆస్తి హద్దు అ.75లు, ఈ హద్దుల మధ్య చ.గ. 1166-98లు చ.మీ. 975-71లు స్థలం యందులోని "ఫస్ట్‌గ్రౌండ్"లోని అవిభక్త, అవిభాజ్య భాగంలో భాగము చ.గ. 42-58లు లేక చ.మీ. 35-61లు స్థలమున్నూ సదరు ఫస్ట్‌గ్రౌండ్‌లోని ఫస్ట్ ఫ్లోర్‌లోని డబుల్ బెడ్‌రూమ్ నెం. 202కు ఫ్లాటుకు (షెడ్యూలు-బి) హద్దులు తూర్పు : కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, యీ హద్దుల మధ్య చ.అ. 963లు ఫ్లాటు. DOC NOs: 290/2008, 291/2008, 2405/2009, S.R.O. కొరిటెపాడు.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ, న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914


## టీడీపీలో చేరిక

సత్తెనపల్లి, జనవరి 18 : పట్టణంలోని 15వ వార్డుకు చెందిన వైసీపీ నేత దూడల జగన్నాధం గురువారం వైసీపీని వీడి కన్నా లక్ష్మీనారాయణ సమయంలో టీడీపీలో చేరారు. జగన్నాధంకు కన్నా లక్ష్మీనారాయణ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దూపగుంట్ల జానకి రామారావు, గుంటూరు ఆశీర్వాదం, ఆరేపల్లి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో విచారణ

పిడుగురాళ్ల, జనవరి 18: మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటనపై గురువారం దిశ డీఎస్పీ రవిచంద్ర, పిడుగురాళ్ల సీఐ వీరాంజనేయులు గ్రామంలో విచారణ చేపట్టారు. ఘటనకు సంబంధించి పలు అంశాలపై గ్రామస్తులతో మాట్లాడి పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి పలువురిని విచారించారు.

## న్యాయం జరిగేలా చూస్తా : కాసు

పిడుగురాళ్ల, జనవరి 18: బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బాలిక అత్యాచారానికి గురైన ఘటన బాధాకరమని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తెలిపారు. గురువారం బ్రాహ్మణపల్లిలో బాలిక కుటుంబసభ్యులు, బంధువులను ఆయన పరామర్శించారు. త్వరలో కలెక్టర్‌తో బాధిత కుటుంబసభ్యులను సమావేశపరిచి వ్యవసాయ భూమి, కొంత నగదు ఇచ్చేలా తనవంతు సాయమందిస్తామన్నారు. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాలికను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగ గురువారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బెనర్జీ, కనుమూరు కోటేశ్వరరావు తదితరులున్నారు.

## మద్యం సీసాలు పట్టివేత

మాచవరం, జనవరి 18: మండలంలోని రేగులగడ్డ గ్రామానికి చెందిన పగడాల రాజు అక్రమ మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారం తెలుసుకున్న ఎస్‌ఐ తన సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు. అతనివద్ద వున్న 25 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని రాజును కోర్టుకు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని విశ్వ వ్యాప్తం చేసిన ఎన్టీఆర్

● వాడవాడలా ఎన్టీఆర్‌కు ఘన నివాళి



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, జనవరి 18 : తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని విశ్వ వ్యాప్తం చేసిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అని టీడీపీ సత్తెనపల్లి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని టీడీపీ ప్రజా వేదికలో గురువారం ఎన్‌టీఆర్ 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి, డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహానికి కన్నా, టీడీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ, రెడ్‌క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలన్నారు. వంద మందికి పైగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, ఆతుకూరి నాగేశ్వరరావు, కటకం రామకృష్ణ, ఎలినేడి లక్ష్మీతులసీ, బొక్కా సంగీతరావు, కే.శ్రీనివాసరావు, రాంబో బుడే, నూర్‌బాషా జానీ బాబు, బండారు నాగరాజు, పత్తిపాటి హరేకృష్ణ, దరువూరి నాగేశ్వర రావు, కంభాల వెంకటేశ్వరరావు, పల్లె మార్కురాజు, గొర్రెపాటి సుశీల, ఆళ్ళ అమరేశ్వరరావు, రావెల చంద్రశేఖర్, దాసరి కోటేశ్వరరావు, కాపుగంటి వెంకటరత్నం, దేవరపల్లి మల్లికార్జునరావు, కట్టా రమేష్, బత్తుల నాగేశ్వరరావు, పూజల వెంకట కోటయ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కన్నా లక్ష్మీనారాయణ రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా సర్టిఫికెట్లను అందించారు.

● పట్టణంలోని ఆదరణ వృద్ధాశ్రమంలో టీడీపీ నియోజ కవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని 18వ వార్డులో ఎన్‌టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఎలినేడి రామస్వామి, అంకాళ్ళ ప్రభుదాసు, బండారు నాగ రాజు, బొక్కా సంగీతరావు, శనగపూల నరసింహారావు, బొజ్జా కాంతారావు, గుంటూరు ఆశీర్వాదం, పురం ఆదాం, ఏకుల రాజశేఖర్, కనుమూరి డానియేలు, దారా ముసలయ్య, ఎలిసిల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. కన్నా కార్యాలయం వద్ద నుంచి టీడీపీ ఎస్సీ సెల్ నేతలు ఆదరణ వృద్ధాశ్రమం వరకు ర్యాలీ నిర్వహించారు.

● సత్తెనపల్లి పట్టణంలోని ఎన్‌టీఆర్ భవన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ రాష్ట్ర నాయకులు ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కటకం రామకృష్ణ, రాంబో బుడే, పిల్లుట్ల సుబ్బారావు, ప్రకాష్, బత్తుల చంద్రశేఖర్, జింతా లోకేశ్వరరావు, పోట్ల అంజనేయులు, మార్కెట్ రాజు, తొరటి వెంకటరావు, అబ్దుల్లా, బచ్చే బాబు పాల్గొన్నారు. మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కార్యాలయంలో ఎన్‌టీఆర్ వర్ధంతిని టీడీపీ నేత డాక్టర్ కోడెల శివరామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్‌టీఆర్, కోడెల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● సత్తెనపల్లి రూరల్ జనవరి 18 : ఎన్టీఆర్ వర్ధంతిని మండలంలోని అన్ని గ్రామాలలో టీడీపీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. నందిగామలో గ్రామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి ఆధ్వర్యంలో కాటూరి మెడికల్ కాలేజి, హాస్పటల్ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆళ్ళ అమరేశ్వరరావు, కోమటినేని శ్రీనివాసరావు, ఆళ్ళ సాంబయ్య, బలిజేపల్లి విజయకుమార్ ఉన్నారు.

● పిడుగురాళ్ల, జనవరి 18 : దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతిని గురజాల నియోజకవర్గంలో వాడవాడలా పార్టీ శ్రేణులు నిర్వహించారు. పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మారుతి హోటల్ వద్ద టీడీపీ నాయకులు వున్నం సురేష్ ఆధ్వర్యంలో, పిల్లుట్ల రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు కొమ్మినేని రామచంద్రరావు, దియ్యా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మాచర్ల బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని టీడీపీ, జనసేన నాయకులు నిర్వహించారు. పల్నాడు హాస్పటల్ వద్ద డాక్టర్ అశోక్‌కుమార్ కూడా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో సాయినిఖిల్, టీడీపీ నాయకులు పాండురంగ శ్రీను, వడ్డవల్లి సాంబశివరావు, తురకా వీరాస్వామి, షేక్ బాబావలి, సయ్యద్ అమీర్‌అలి, కనిగిరి శ్రీను, పిల్లి చెన్నారావు, పణితి రవి, చల్లగుండ్ల శ్రీను, ఎల్‌వీఆర్, జొన్నలగడ్డ శ్రీను, చల్లగుండ్ల శ్రీను, కామిశెట్టి రమేష్, దూదేకుల ఖాశింసైదా, గండికోట వెంకటేశ్వర్లు, మేకల రాంబాబు తదితరులున్నారు.

● బెల్లంకొండ, జనవరి 18 : బెల్లంకొండలో దివంగత ఎన్‌టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా వన్నాయపాలెం, పాపయపాలెం గ్రామాల్లో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రాజుపాలెంలో ఎన్‌టీఆర్ విగ్రహం వరకు బీసీ సంఘం మండల అధ్యక్షుడు గుంజా గంగారావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి సముద్రం, తెలుగు యువత అధ్యక్షుడు సలాం, తెలుగు మహిళా అధ్యక్షురాలు నాగమని బాయి, టీడీపీ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బీసీ సంఘం అధ్యక్షుడు గుంజా గంగారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఇబ్రహీం, ఓర్సు రాంబాబు, రసూల్, సయ్యద్ జబ్బార్, మాజీ డీలర్ ఉరేష్, కొండయ్య, శ్రీనివాసరావు, పెద్ద హయూం, చిట్టి, సయ్యద్ జానీ, సుభానీ, ఎన్.పిచ్చయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● క్రోసూరు, జనవరి 18 : క్రోసూరులో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్‌లు కాంద్రు కాశయ్య, ఏపూరి నాగేశ్వరరావు, నియోజకవర్గ టీడీపీ నాయకులు కంచేటి సాయిబాబు, మాజీ జడ్పీటీసీ టీ.బాల రామకృష్ణంరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. మండలంలోని పీసపాడులో కూడా అన్నదానం చేశారు. ఊటుకూరులో తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి వేగుంట రాణి ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని అందుకూరులో మాజీ సర్పంచ్ తాళ్ళూరి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ దిగుమర్తి అప్పారావు, చావా మురళీ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. బాలెమర్రులో టీడీపీ నాయకులు బొబ్బా వెంకటేశ్వర్లు, పీసపాడులో కంచేటి నరసింహారావు, 88 తాళ్ళూరులో రాయపాటి పూర్ణ, ఉయ్యందనలో నీలం రామారావు, ఏపూరి రామకోటేశ్వరరావు, హసానాబాద్‌లో షేక్ బడా, దొడ్లేరులో మొగల్ జాన్, బత్తుల హనుమంతరావు, అనంతవరంలో సర్పంచ్ పిల్లకతుపుల రామయ్య, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు తోకా వెంకటరావు, ఆవుల వారిపాలెంలో అల్లరి సుధాకర్, కోలా సుభాష్ చంద్రబోస్, విప్పర్లలో కొండవీటి శ్రీనివాసరావు, చెరుకూరి నాగేశ్వరరావు, ఎర్ర బాలెంలో కుంభా ఏడుకొండలు, పగడాల రాజు ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ వర్ధంతి నిర్వహించారు. క్రోసూరులో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు నలజాల కోటేశ్వరరావు, అనుమాల పూర్ణ, కొమ్మినేని సతీష్, షేక్ ముస్తఫా, మైసూరు బాబు, రామాంజనేయులు పాల్గొన్నారు.

● ముప్పాళ్ళ జనవరి 18 : తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని టీడీపీ మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు అన్నారు. మండల ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద మదిర రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ఎంపీపీ రావిపాటి మధుబాబు, గంగారాం ఖాశిం, అబ్దుల్ మజీద్, రుద్రుబాటి రామకృష్ణ, ఏ.శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీనివాసరావు, బొడ్లపాటి మౌలాలి పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. తెలుగు ప్రజల ఆత్మగౌరవం నందమూరి తారక రామారావు అని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు మండలంలోని ఇరుకుపాలెం, మాదల గ్రామాలలో ఆయన పాల్గొని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బత్తు ల నాగేశ్వరరావు, రావిపాటి నానయ్య, మాజీ ఉప ఎంపీపీ రావిపాటి మధుబాబు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● వెల్దుర్తి, జనవరి 18 : మండల పరిధిలో టీడీపీ నేతలు గురువారం టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని శిరిగిరిపాడు, బోదలవీడు, పట్లవీడులతోపాటు పలు గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పులుసు శివారెడ్డి, రామకృష్ణ, బీరవల్లి రామిరెడ్డి, మునలయ్య, అక్కిరెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

● మాచవరం, జనవరి 18: మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మాచవరం, వేమవరం, మోర్జంపాడు, మల్లవోలు, కొత్తపాలెం, పిల్లుట్ల, తదితర గ్రామాలలో ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పులిహోర, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, దున్నా చెన్నయ్యచౌదరి, యడ్లపల్లి రామారావు, చల్లాపల్లి నరసింహారావు, షేక్ హసన్‌వలి, కె.కృష్ణమూర్తి, ఎం.మల్లయ్య, కె.శౌరిబాబు, మోమిన్ అక్బర్, గడిపూడి శ్రీకాంత్, చందాల శివ, సైదయ్య, జి.శ్రీకాంత్, బి.రామయ్య, కె.శ్రీనివాసరావు, కె.రామయ్య, ఎం.కోటేశ్వరరావు, జి.మల్లిఖార్జునరావు, గంగాధర్, యుగంధర్, శివకుమార్, రమేష్, కె.శివ, లక్ష్మీనారాయణ, కె.సైదయ్య, శ్రీనివాసరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● అచ్చంపేట, జనవరి 18 : అచ్చంపేటలో దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అచ్చంపేటలోని ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, నల్లమేకల వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీనివాసరావు, జువ్వా రామారావు, మొక్కపాటి గిరిబాబు, ఎనిగండ్ల కోటయ్య, ఎస్‌కే కాసుల, పొన్నెకంటి రవి, బత్తుల వెంకటరావు, రేపూడి తోమాస్, తాళ్ళూరి సుబ్బారావు, పొన్నెకంటి గోవిందు, తిరువాయిపాటి ఆంజనేయులు పాల్గొన్నారు.

● దాచేపల్లి, జనవరి 18: ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని నారాయణపురంలోని 12వ వార్డులో 100 మందికిపైగా వృద్దులకు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో టీడీపీ సీనియర్ నాయకులు సొసైటీ నారాయణ, మాజీ సర్పంచ్ సాదినేని కోటేశ్వరరావు, వార్డు మాజీ సభ్యులు కంభంపాటి వెంకటనారాయణ, బండారు పెదవీరయ్య, బండారు వెంకటేశ్వర్లు, బండారు బాలభాస్కర్, వేముల నరసింహారావు, తుమ్మల ప్రసాద్, ఓర్సు వెంకటేశ్వరరావు, పోగుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకులు చింతపల్లి హసన్ అహ్మద్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

● రాజుపాలెం, జనవరి 18 : తెలుగువాడి పౌరుషాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి ఎన్టీఆర్ అని నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని ఆకులగణపవరం, రాజుపాలెం, బలిజేపల్లి, నెమలిపురి, అనుపాలెం, రెడ్డిగూడెం తదితర గ్రామాలలో ఎన్టీఆర్ వర్ధంతిని పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామాలలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, నియోజకవర్గ నాయకులు డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి పూజల వెంకటకోటయ్య, మాజీ ఎంపీపీ గుత్తా వెంకట్రావు, పార్లమెంటు కమిటీ నాయకులు అంకాళ్ల ప్రభుదాసు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు చిన్నబోయిన రాఘవయాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అంచుల నరసింహారావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు వర్ల శ్రీను, నియోజకవర్గ అధికార ప్రతినిధి షేక్ అల్లాభక్షు, ప్రధాన కార్యదర్శి పగడాల శ్రీను, మాజీ సర్పంచ్ నల్లూరి లక్ష్మీనారాయణ, వాసా వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు నర్రా మల్లయ్య, జంగం రాజ, తమటం వీరయ్య, సఖినాల ధర్మరావు, లేబాకుల బ్రహ్మయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శనగపూల వెంకయ్య, తెలుగు రైతు నాయకులు గుర్రాల జగన్, గడేమ వెంకట్రావు, తదితరులు ఉన్నారు.

● పెదకూరపాడు, జనవరి 18 : మండలంలోని పలు గ్రామాల్లో ఎన్‌టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పెదకూరపాడులోని మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద జరిగిన కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ వర ప్రసాదు మాట్లాడుతూ ఎన్‌టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మండలంలోని బలుసుపాడులో ఎన్‌టీఆర్ వర్ధంతిని టీడీపీ మండల నేతలు బండి నరసింహారావు, ఘంటా పాపయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామగోపాలరావు, గల్లా బాబూరావు, టీడీపీ మండల నేతలు ఏటుకూరి బ్రహ్మయ్య మాజీ ఉప సర్పంచ్ బెబ్బులి కోటేశ్వరరావు, భావన రాంబాబు, కూరపాటి వెంకటరావు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోతు శౌరయ్య

● నకరికల్లు, జనవరి 18 : తెలుగు జాతి ఉన్నంత వరకు ప్రజల హృదయాల్లో ఎన్‌టీఆర్ జీవించే ఉంటారని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోతు శౌరయ్య అన్నారు. గురువారం ఎన్‌టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని నకరికల్లులో ఎన్‌టీఆర్ విగ్రహానికి శౌరయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి వెంకటరావు, దూదేకుల హుస్సేన్‌బీ, వేల్పుల ఆవుల రాజు, ఢీకొండ మహానంది, షేక్ జాన్ ఎం.కాశీ విశ్వనాథం, భవనాసి కిషోర్, షేక్ అలీ బాషా, గోపిశెట్టి వెంకట శివయ్య, తిరుమలశెట్టి సుబ్బారావు, ఢీకొండ రామదాసు, తిరుమలశెట్టి చిన రంగయ్య, భవనం సాంబశివరావు, ఇర్ల నాగభూషణం, గుజ్జుల పౌలు, గోపిశెట్టి ఆంజనేయులు పాల్గొన్నారు. అలాగే నరసింగపాడులో గురువారం రాత్రి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. దేచవరంలో కూడా ఎన్టీఆర్‌వర్ధంతి నిర్వహించారు.

● అమరావతి, జనవరి 18 : టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు వర్ధంతిని మండల పరిధి గ్రామాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. అత్తలూరులో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, గుంటూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి, పఠాన్ నూర్జహాన్‌తో పాటు స్థానిక టీడీపీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరావతి, ధరణికోట, వైకుంఠపురం, లేమల్లె, లింగాపురం, ముత్తాయపాలెం, పెదమద్దూరు, మునగోడు, దూపూడి తదితర గ్రామాలలో టీడీపీ, జనసేన నాయకులు ఎన్‌టీఆర్‌కు నివాళులర్పించారు. అమరావతిలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్పెంటర్స్ సంఘం ఆధ్వర్యంలో కూడా ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. టీడీపీ మండల, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.


ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

సంప్ర: 99854 11225 | 99854 01330 | 99854 01690 | 99854 77867


## తెలుగు జాతి గుండె చప్పుడు ఎన్టీఆర్

● మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు, జనవరి 18 : తెలుగు జాతి గుండె చప్పుడు ఎన్‌టీ రామా రావు అని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మండలంలోని ముస్సాపురంలో ఎన్‌టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన విగ్రహాన్ని కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం ఆవిష్కరించారు. శ్రీధర్ మాట్లాడుతూ దేశంలో నే సంక్షేమానికి నాంది పలికిన వ్యక్తి ఎన్‌టీఆర్ అన్నారు. జగన్‌కు దోచుకోవటం, దాచుకోవటం తప్పా ప్రజాస్వామ్యమంటే విశ్వాసం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు వెన్నా సాంబశివారెడ్డి, జిల్లా నాయకులు పఠాన్ నూర్జహాన్, తెలుగు యువత నియోజకవర్గ నాయకులు కొమ్మాలపాటి సాయి సుధాకర్, ఎన్‌ఆర్‌ఐ మాగులూరి భాను ప్రకాష్, టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, టీడీపీ మండల నేతలు మద్దినేని నరసింహారావు, మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామగోపాలరావు, గల్లా బాబూరావు, టీడీపీ నేతలు మద్దిరాల గంగాధర్, కె.హనుమంతరావు, షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ మిలటరీ మౌలాలి, నెల్లూరి మల్లిఖార్జున్, మక్కెన సాగర్, షేక్ ముంతాజ్, పాటిబండ్ల శివమ్మ, గంగినేని లీలావతి, ఎం.చంద్రశేఖర్, దాసరి కృష్ణారావు, దాసరి రాంబాబు, పాటిబండ్ల బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. తొలుత మండలంలోని పెదకూరపాడు, పొడపాడు, హుస్సేన్‌నగరం గ్రామాల్లోని ఎన్‌టీఆర్ విగ్రహాలకు శ్రీధర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులతో పాటు జనసేన నాయకులు కూడా పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనాల భారీ ర్యాలీ

తెలుగు యువత ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని పెదకూరపాడు నుంచి పొడపాడు, ముస్సాపురం, పాటిబండ్ల, బుచ్చయ్యపాలెం, హుస్సేన్‌నగరం గ్రామాల మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు యువత సారథి కొమ్మాలపాటి సాయి సుధాకర్, గల్లా శివ ఉన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తా : బ్రహ్మారెడ్డి



మాచర్లలో ఎన్టీఆర్ వర్ధంతిలో మాట్లాడుతున్న బ్రహ్మారెడ్డి

మాచర్ల, జనవరి 18: నాలుగుసార్లు ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని, తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తన తల్లి దుర్గాంబ శాసనసభ్యురాలిగా ఉన్న సమయంలో వరికపూడిశెల ప్రాజెక్ట్‌పై కొన్ని అభ్యంతరాలు చేసినప్పుడు జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొస్తే అది మూలనపడే పరిస్థితి తెచ్చారన్నారు. రైతులపై చిత్తశుద్ధి ఉంటే జెర్రివాగు ప్రారంభించడం చేతకాక వేయి కోట్లు పెట్టి వరికపూడిశెల తీసుకొస్తారంటా అని ఎద్దేవా చేశారు. దుర్గి మండలం ధర్మవరంలో ఎటువంటి అభివృద్ధి జరగడం లేదని, కాంట్రాక్టర్లు కమిషన్లు ఇచ్చుకోలేక పనులు వదిలి పారిపోయారని అన్నారు. నాలుగుసార్లు రామకృష్ణారెడ్డి పాలన చూశారు.. ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో, మాచర్ల నియోజకవర్గంలో ప్రజలకు స్వేచ్ఛ వాయువులు అందించడం మనందరి బాధ్యత అన్నారు. రానున్న మూడు నెలలు కష్టపడి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందామని, మాచర్లలో టీడీపీ జెండాను ఎగురవేద్దామని అన్నారు. ఎన్టీఆర్ వేషధారణలో టీడీపీ కార్యకర్త ఉప్పుతోళ్ల పెద ఏడుకొండలు అలరించారు. అనంతరం లెప్రసీ కాలనీలో పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, నేరేటి వీరాస్వామి యాదవ్ పాల్గొన్నారు.

● దుర్గి, జనవరి 18 : అన్న ఎన్టీఆర్ సాక్షిగా మాచర్ల నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేస్తామని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ సెంటర్లో ఆయన విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. మాచర్లలో ఓటమి భయంతోనే అధికారపార్టీ నాయకులు పోలీసుల అండతో టీడీపీ నేతలు, కార్యకర్తలపై బైండోవర్ కేసులు పెడుతున్నారని, ఇది వారి ఓటమికి మొదటి సూచిక అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కుర్రి శివారెడ్డి, మాగులూరి నారయ్య, మేకల దాను, సింగు నాగేశ్వరరావు, సూరె వెంకటేశ్వర్లు, ఆకుల చిన చెన్నయ్య, జానకి రామయ్య, వంకమళ్ల కోటేశ్వరరావు, ఉన్నం నరసింహం, చిరుమామిళ్ల రామారావు, సూరె కృష్ణ, మేకల రాముడు, బీమా అంజయ్య, నక్కబోయిన కొండలు తదితరులు పాల్గొన్నారు.

● రెంటచింతల, జనవరి 18 : తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. రెంటచింతలలోని బస్టాండ్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి బ్రహ్మారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెంటచింతల, తుమ్మకోట, పశర్లపాడు, ఎన్టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అతిధూతల వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత గొంటు ఆదిరెడ్డి, టీడీపీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, ఎన్.శ్రీనివాసరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొంటు సుమంత్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు ఎం.రాజారెడ్డి, చేరెడ్డి కృష్ణారెడ్డి, ఆర్యవైశ్య నేత నాళం పెదబాబు, పేరం సర్వారెడ్డి, వెన్నా కృష్ణారెడ్డి, గొట్టం శ్రీనివాసరెడ్డి, ఎన్టీఆర్ ఫౌండేషన్‌కు చెందిన షరీఫ్, లక్ష్మయ్య, చల్లగుండ్ల రామచంద్రయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాలుగోసారి సీఎం కాబోతున్నారు : బ్రహ్మారెడ్డి

ఏప్రిల్ నెలలో చంద్రబాబు నాల్గవసారి సీఎం కాబోతున్నారని స్థానిక సంస్థలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీపీలు ఎడాపెడా సంతకాలు చేసి ఇబ్బందులు పడొద్దని, అక్రమాలపై ఖచ్చితంగా దర్యాప్తు చేయిస్తానని ఇప్పుడు సంతకం పెట్టమన్నోళ్లు అప్పుడు కాపాడలేరని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. రెంటచింతలలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భయంతో ప్రభు భక్తిని వ్యక్తం చేసి ప్రజలకు జవాబుదారీతనం వహించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించొద్దని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ నేత ఆదిరెడ్డి, మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు అబ్బిరెడ్డి, శ్రీనివాసరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు రాజారెడ్డి, చేరెడ్డి కృష్ణారెడ్డి, బోడపాటి రామకృష్ణ, అప్పయ్య, దళిత నేత మామిడి రవి, జ్ఞానయ్య, దానయ్య, బాల ఏసు తదితరులు పాల్గొన్నారు.

● కారంపూడి, జనవరి 18: తెలుగువారి ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం ఎన్టీఆర్ అని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. కారంపూడిలో గురువారం నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతిలో ఆయన పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలోని సమస్యలన్నీ పరిష్కారమవుతాయన్నారు. అలాగే మండలంలోని ఇనుపరాజుపల్లెలో తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ ఆధ్వర్యాన ఎన్టీఆర్ వర్ధంతిని జరిపారు. చింతపల్లి, పేటసన్నిగండ్లలో కూడా ఎన్టీఆర్ వర్ధంతిని జరిపారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య, మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, మాజీ అధ్యక్షులు బొల్నేడి శ్రీనివాసరావు, చప్పిడి రాము, తండా మస్తాన్‌జాని, బీసీ సెల్ అధ్యక్షుడు గోరంట్ల నాగేశ్వరరావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు తుపాకుల చిన రత్తయ్య, బొల్నేడి కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాల్వ పేరయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాలునాయక్, జనసేన మండల అధ్యక్షుడు కృష్ణబాబు, ఆర్యవైశ్య సంఘ నేతలు ఎస్‌పీఆర్ కృష్ణ, శంకర్, పూర్ణచంద్రరావు, షేక్ నన్నేసా, ఉప ఎంపీపీ చావా వీరాంజనేయులు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోడెల విగ్రహావిష్కరణ

ముప్పాళ్ళ జనవరి 18: మండలంలోని కుందురువారిపాలెంలో దివంగత మాజీ శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. కోడెల కుమారుడు డాక్టర్ కోడెల శివరాం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం జరిగింది. కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పల్నాడు వార్తలు







లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

నరసరావుపేట రూరల్, జనవరి 18: పేద ప్రజల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎస్‌ఆర్ శంకర్ కాన్ఫరెన్స్ హాలులో స్వయం సహాయక సంఘాల సభ్యులకు పావలా వడ్డీ రీయింబర్స్‌మెంటు నగదును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 13364 మంది లబ్ధిదారులకు రూ 1,60,11,480/- వడ్డీ రీయింబర్స్‌మెంటు లబ్ధిదారుల ఖాతాలో జమచేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పల్నాడు జిల్లాలో 219 గృహాలు నిర్మాణం మొదలు కాలేదని, బేస్మెంట్ లెవల్ కింద 12811 గృహాలు, బేస్మెంట్ లెవల్ వరకు 12005, రూఫ్‌లెవల్ వరకు 1818, స్లాబ్ పూర్తయినవి 2494గృహాలు ఉన్నాయన్నారు. పల్నాడు జిల్లాలో ప్రారంభమైన 39507 ఇండ్లలో 10160 ఇండ్లు పూర్తయ్యాయన్నారు. వారిలో 13364మంది బ్యాంకు రుణాలు తీసుకున్నారన్నారు. వారందరికీ వడ్డీ పూర్తి రీయింబర్స్‌మెంటు కింద రూ.1,60,11,480/- వారి ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి వేణుగోపాల్, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.



హస్పటల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, మాచర్ల టీడీపీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి

## శ్రీదత్త సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ ప్రారంభం

వినుకొండ, జనవరి 18: పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డులోని డైమండ్ టవర్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీదత్త సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ 4వ బ్రాంచిను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుతో పాటు మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, అడిషనల్ ఎస్పీ రాఘవేంద్రలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యుడు గార్లపాటి కృష్ణకాంత్ మాట్లాడుతూ శ్రీదత్త సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్‌లో పల్నాడు, ప్రకాశం జిల్లా వాసులకు అతి తక్కువ ఖర్చుతో అన్నిరకాల వైద్యసేవలు అత్యాధునిక వైద్యపరికరాల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. అన్నివేళల్లో అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయని, జర్నలిస్టులకు హెల్త్ కార్డుపై చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యాపార వేత్తలు కపిలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయగుప్త, వివిధ వైద్యశాలలకు చెందిన వైద్యులు, పట్టణ పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరచెరువును పరిశీలించిన కమిషనర్

వినుకొండ టౌన్, జనవరి 18: పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు సింగరచెరువుకు ఎన్‌ఎస్‌పీ కాలువ ద్వారా నీటిని నింపడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ వెంకయ్య తెలిపారు. ఎన్‌ఎస్‌పీ అధికారులతో కలిసి గురువారం పెరుమాళ్లపల్లి మేజర్ కాలువతో పాటు సింగరచెరువును పరిశీలించారు. ఈ నెల 5వ తేదీ నుంచి సింగరచెరువుకు పూర్తిసామర్థ్యంతో నీరు నింపడం జరుగుతుందన్నారు. ఏప్రిల్, మే నెల వరకు తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన తెలిపారు. ఆయనతో పాటు ఎన్‌ఎస్‌పీ డీఈ రాజన్, ఏఈ విజయకుమార్, మున్సిపల్ ఏఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సింగరచెరువును పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకయ్య

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

**● ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు**

శావల్యాపురం, జనవరి 18: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషిచేయాలని ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీపై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వెలుగు, ఉపాధిహామీ సిబ్బందికి గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామాలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 9 రకాల టీంలలో గ్రామాలలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల ఆధారంగా కావలసిన టీంను ఎంపిక చేసుకొని నెలాఖరులోపు ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. మండలంలోని 11 సచివాలయాల పరిధిలో శుక్రవారం ప్రారంభం కానున్న కులగణన సర్వేని వలంటీర్లు సమర్థవంతంగా నిర్వహించేలా సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఈవోపీఆర్డీ సుగుణ, ఏపీఎం గుమ్మడిల్లి వాసుబాబు, ఏపీవో కటారపు రామారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కుప్పం శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



విజేతలతో పీడీలు, సచివాలయ సిబ్బంది తదితరులు

## ఆడుదాం-ఆంధ్ర మండలస్థాయి కబడ్డీ పోటీలు

వేల్పూరు (శావల్యాపురం) జనవరి 18: ఆడుదాం-ఆంధ్ర మండలస్థాయి కబడ్డీ పోటీలను మండలంలోని వేల్పూరు జడ్పీపాఠశాలలో గురువారం నిర్వహించారు. మండలంలోని 11సచివాలయాల నుంచి 11 పురుషుల జట్లు, 11 మహిళల జట్లు మండలస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కాగా వారిలో పురుషుల విభాగంలో వేల్పూరు-1, వేల్పూరు-2 సచివాలయాల జట్లు ఫైనల్‌కు చేరాయి. మహిళల విభాగంలో వేల్పూరు-1, శావల్యాపురం జట్లు ఫైనల్‌కు చేరాయి. తుదిపోరులో పురుషుల విభాగం నుంచి వేల్పూరు-2 సచివాలయ జట్టు, మహిళ విభాగం నుంచి శావల్యాపురం సచివాలయ జట్టు గెలుపొంది నియోజకవర్గస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య తెలిపారు. గెలిచిన జట్లు త్వరలో వినుకొండలో నిర్వహించనున్న ఆడుదాం-ఆంధ్ర నియోజకవర్గ పోటీలలో పాల్గొంటాయన్నారు. విజేతలను ఎంపీడీవో, పీడీలు రాగుల రాధాకృష్ణమూర్తి, కాకుమాను రాజేష్, మణి, సుజాత, పంచాయతీ కార్యదర్శులు కోమటినేని అశోక్‌చౌదరి, యుగంధర్, గ్రామపార్టీ అధ్యక్షుడు టి. కబ్బారావు తదితరులు అభినందించారు.

● రొంపిచర్ల, జనవరి 18: ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి జట్ల వివరాలను వ్యాయామ ఉపాధ్యాయులు గురువారం తెలియ జేశారు. వాలీబాల్ విన్నర్‌గా కొత్తపల్లి, రన్నర్‌గా రొంపిచర్ల, కబడ్డీ విన్నర్‌గా కొత్తపల్లి, రన్నర్‌గా గోగులపాడు జట్లు నిలిచాయి. బ్యాడ్మింటన్‌లో రెడ్డిపాలెం, రన్నర్‌గా రొంపిచర్ల జట్లు నిలిచినట్లు తెలిపారు. వీరు నియోజకవర్గం, తరువాత జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### ఎస్పీని కలసిన యడ్లపాడు ఎస్ఐ

నరసరావుపేట లీగల్, జనవరి 18: ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలోని రెంటచింతల పోలీసు స్టేషన్ నుంచి యడ్లపాడు స్టేషన్‌కు బదిలీ ఐన ఎస్ఐ జె శామ్యూల్ రావీవ్ గురువారం పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వై రవి శంకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యడ్లపాడు మండల పరిధిలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని ఆదేశించారు.

# పేదలకు న్యాయంచేసిన వ్యక్తి ఎన్‌టీఆర్

**● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు**



నరసరావుపేటలో ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

నరసరావుపేట టౌన్, జనవరి 18 : పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తి అన్న ఎన్‌టీఆర్ అని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం నరసరావుపేట టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో ఎన్‌టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యం అయ్యిందని, సంక్షేమ కార్యక్రమాల పేరుతో పేదలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్యాయం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలలో టీడీపీ జనసేన ఉమ్మడి ప్రభుత్వం వస్తుందని, అన్న ఎన్‌టీఆర్ ఆశయసాధనకు నేటి యువత ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో వేమలుపల్లి వెంకటనరసయ్య, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మానుకొండ శివప్రసాదు, రాష్ట్ర హెచ్‌ఆర్‌డీ సభ్యుడు వల్లెపు నాగేశ్వరరావు, గొట్టిపాటి జనార్దన్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్‌కుమార్, జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు కుమ్మెత కోటిరెడ్డి, చంద్రా ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు కడియాల రమేష్‌బాబు, రాపర్ల జగ్గారావు,రఫీ, నరసింహారావు, దాసరి ఉదయశ్రీ, క్రోసూరి రాధిక, కనుమూరి లక్ష్మి, గోనుగుంట్ల శ్రీనివాసరావు,లింగా వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు, శ్రీరామినేని ప్రసాద్, భార్గవ్‌సాయి, తదితరులు పాల్గొన్నారు.

### రైతు సంక్షేమానికి ఎన్‌టీఆర్ బాటలు: డాక్టర్ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, జనవరి 18: బడుగుల, రైతు సంక్షేమానికి బాటలు వేసిన మహనేత అన్న ఎన్‌టీఆర్ అని టీడీపీ నియోజకవర్గఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. గురువారం టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఎన్‌టీర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నరరావుపేట పట్టణంలో జూపల్లి సెంటర్, రిజిస్టర్ ఆఫీస్, స్టేషన్‌రోడ్లోని అండర్ గ్రౌండ్ బ్రిడ్జి, ఎన్జీవోకాలనీ, రామిరెడ్డిపేట వార్డులలో ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళుఅర్పించారు. రామిరెడ్డిపేటలోని ఎన్‌టీర్ విగ్రహానికి, మాజీ కౌన్సిలర్ రావిళ్ళ లక్ష్మినారాయణ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం, రక్తదానం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమలో టీడీపీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల సింహాద్రియాదవ్, రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మీరావలి, టీడీపీ రొంపిచర్ల మండల అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య, బండారుపల్లి విశ్వేశ్వరరావు, మాబు, ఎన్‌జీవో కాలనీలో కోట నాగసుధీర్, కమిటీ సభ్యులు, టీడీపీ అభిమానులు, పెద్దఎత్తున పాల్గొన్నారు. కాగా కాకతీయ నగర్, పడమట బజార్, పల్నాడు పాత బస్టాండ్ వద్ద, పల్నాడు రోడ్డులోని పాత చెక్‌పోస్ట్, పారడైజ్ ఫంక్షన్ హాల్ వద్ద ఎన్‌టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

● పల్నాడు రోడ్డులో డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లో ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం పేదలకు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు అన్నదానం నిర్వహించారు.

### సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్‌టీఆర్: ప్రత్తిపాటి



ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 18: దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్‌టీఆర్ అని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎన్‌టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమంను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్‌టీఆర్ ట్రస్ట్ సౌజన్యంతో ఐటీడీపీ, తెలుగు యువత, టీఎన్ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఎన్ఆర్‌టీ సెంటర్‌లో కూడా ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకు రావటమే ఎన్‌టీఆర్‌కు నిజమైన నివాళి అన్నారు. టీడీపీని తిరిగి అధికారంలోకి తెచ్చుకునే అవకాశం ఇపుడు ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. కాగా పట్టణంలోని 7, 9, 18 వార్డుల్లో ఎన్‌టీఆర్ విగ్రహాలకు నివాళి అర్పించి అన్నదాన శిబిరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు, టీడీపీ నాయకులు షేక్ కరిముల్లా, ఇనగంటి జగదీష్, తుపాకుల అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయి బాబు తదితరులు పాల్గొన్నారు.

### యువతకు మార్గదర్శకుడు ఎన్‌టీఆర్: మాజీ ఎమ్మెల్యే జీవీ

వినుకొండ, జనవరి 18: వెనుకబడిన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత అన్న ఎన్‌టీ రామారావుకే దక్కిందని, నేటి యువతకు ఆయన మార్గదర్శకులని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక గంగినేని కళ్యాణ మండపంలో ఎన్‌టీ రామారావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం పార్టీ కార్యకర్తలు నిర్వహించారు. కార్యక్రమానికి 10వేల మందికి పైగా పార్టీ కార్యకర్తలు పాల్గొనడంతో కళ్యాణ మండపం కిక్కిరిసి పోయింది. ముందుగా టీడీపీ జెండాను జీవీ ఆంజనేయులు ఆవిష్కరించారు. ఎన్‌టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి 250మంది టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జీవీ మాట్లాడుతూ తెలుగు వారి ఖ్యాతిని ఇండాం తరాలుగా వ్యాపింపజేసిన ఘనత మహనేత ఎన్‌టీఆర్‌దే అన్నారు. ఎన్‌టీఆర్ ఆశయాలను నడిపిస్తున్న నారా చంద్రబాబునాయుడు కోసం అందరం నడుంబిగించి చేయిచేయి కలిపి ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అహంకార పాలన సాగుతుందని, ఓటమి భయంతో ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలపై దాడులు చేయించి తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, త్వరలో వీరి అరాచకాలకు ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ 9 నెలల వ్యవధిలో కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలించిన ఘనత ఎన్‌టీఆర్‌కే దక్కిందని అన్నారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టినా భయపడేది లేదని, రాష్ట్రంలో జనసేన, టీడీపీ సంయుక్త ప్రభుత్వం రాబోతుందన్నారు. ముస్లిం మైనార్టీలపై దాడులకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని టీడీపీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తాక్ అహమ్మద్ అన్నారు. కార్యక్రమంలో టీడీపీ జాతీయ క్రమశిక్షణ సభ్యుడు గుంటుపల్లి నాగేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకుడు మానుకొండ శివప్రసాద్, జనసేన పార్టీ నాయకులు కొంజేటి నాగశ్రీను రాయల్, నిశ్శంకర శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు డాక్టర్ పారా లక్ష్మయ్య, లగడపాటి వెంకట్రావు, పెమ్మసాని నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, మురళీకృష్ణయాదవ్, మాదినేని ఆంజనేయులు, తిరుమలశెట్టిబాలయ్య, జరపాల గోవిందునాయక్, పఠాన్ ఆయూబ్‌ఖాన్, సౌదాగర్ జానీబాషా, గన్నమనేని వెంకయ్య, వంకాయలపాటి పేరయ్య, యరమాసు కోటేశ్వరరావు, గంగినేని ఆంజనేయులు, ముత్తినేని ఏడుకొండలు, రొడ్డా వీరాంజనేయరెడ్డితో పాటు వివిధ విభాగాలకు చెందిన పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

● రొంపిచర్ల: మండలంలోని గ్రామాల్లో ఎన్‌టీఆర్ వర్ధంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని విగ్రహాలకు టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 2024ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపడుతుందని నాయకులు తెలిపారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### ఆరేపల్లిలో ఉచిత వైద్య శిబిరం

రొంపిచర్ల, జనవరి 18: మండలంలోని ఆరేపల్లిలో నెక్స్ట్ జనరేషన్ సేవ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ చదలవాడ ఆదిత్య ఈ శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందజేశారు. ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. నరసరావుపేట అసెంబ్లీ స్థానంలో అరవిందబాబును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అంకమరాజు, మాబూ, మురళి, మానుకొండ శ్రీనివాసరావు, కొండలరావు, శివ, కొండలు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల హృదయాల్లోనే ఎన్‌టీఆర్: నాగోతు



నకరికల్లులో ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోతు శౌరయ్య తదితరులు

నకరికల్లు, జనవరి 18: తెలుగు జాతి ఉన్నంత వరకు ప్రజల హృదయాల్లో ఎన్‌టీఆర్ జీవించే ఉంటారని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోతు శౌరయ్య అన్నారు. గురువారం ఎన్‌టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకొని నకరికల్లులో ఎన్‌టీఆర్ విగ్రహానికి నాగోతు శౌరయ్య నివాళులర్పించారు. వర్ధంతి సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో తిరుమలశెట్టి వెంకటరావు, దూదేకుల హుస్సేన్‌బీ, వేల్పుల ఆవుల రాజు, ఢీకొండ మహనంది, షేక్ జాన్ ఎం.కాశీ విశ్వనాథం, భవనాసి కిషోర్, షేక్ అలీబాషా, గోపిశెట్టి వెంకటశివయ్య, తిరుమలశెట్టి సుబ్బారావు, ఢీకొండ రామదాసు, తిరుమలశెట్టి చిన రంగయ్య, భవనం సాంబశివరావు, ఇర్ల నాగ భూషణం, గుజ్జుల పౌలు, గోపిశెట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

● నరసరావుపేట రూరల్: మండలంలోని రావిపాడు, లింగంగుంట్ల, యలమంద, ఉప్పలపాడు, కాకాని, పెట్లూరివారిపాలెం, కొండకావూరు, పమిడిమర్రు, గురవాయపాలెం, గోనెపూడి, చినతురకపాలెం, కేశానుపల్లి, బసికాపురం, పెదతురకపాలెం, ములకలూరు, పెదరెడ్డిపాలెం, ఇసప్పాలెం, దొండపాడు, జొన్నలగడ్డ, రంగారెడ్డిపాలెం తదితర గ్రామాల్లో ఎన్‌టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

● శావల్యాపురం: ఎన్టీఆర్ వర్ధంతిని మండలంలోని వేల్పూరు, పోట్లూరు, కొత్తలూరు, శావల్యాపురం, శానంపూడి, బొందిలిపాలెం, మతుకుమల్లి, వయ్యకల్లు, కారుమంచి తదితర గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. వేల్పూరు లైబ్రరీ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి జడ్పీటీసీ పారా హైమావతి నివాళులర్పించారు. తెలుగుయువత నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. శావల్యాపురంలో గ్రామపార్టీ అధ్యక్షుడు నలమాటి వెంకటేష్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్, పరిటాల విగ్రహాలకు పాలాభిషేకాలు నిర్వహించారు.

● నూజెండ్ల: సంక్షేమ పథకాలు అమల్లో ఎన్‌టీ రామారావు చూపిన చొరవ, అమలు చేసిన విధానం చిరస్థాయిగా నిలిచిపోతుందని ఉమ్మడి గుంటూరు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ లగడపాటి వెంకటరావు అన్నారు. మండల కేంద్రం నూజెండ్ల, గుర్రపునాయుడుపాలెం, రవ్వవరం శ్రీకొండగురునాథస్వామి దేవాలయం వద్ద కాకతీయ సేవా సమితి సత్రంలో, గ్రామాల్లోని ఎన్‌టీఆర్ విగ్రహాలకు గురువారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నూజెండ్లలో జరిగిన సభలో లగడపాటి వెంకటరావు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి ఎన్‌టీఆర్ కృషిచేశారన్నారు. కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు మీసాల మురళీకృష్ణ యాదవ్, జీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ గంగినేని ఆంజనేయులు, బచ్చు అంజిరెడ్డి, గంగినేని బ్రహ్మయ్య, సోమేపల్లి బ్రహ్మయ్య, బొట్ల అంజయ్య, మరిడి సురేష్, గంగినేని రాఘవ, వెంకటేశ్వరరావు, లగడపాటి సూరిబాబు, ఎండ్లూరి వెంకటరావు, ఉట్టిగంపల అంజిబాబు, నూజెండ్ల సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, బీ ఏడుకొండలు, నిడమానూరి శ్రీనివాసరావు, జనసేన నాయకుడు పీ రజబాబు తదితరులు పాల్గొన్నారు.

● బొల్లాపల్లి: మండలంలోని వెల్లటూరులో ఎన్‌టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు, యువకులకు స్లోబైక్, కబడ్డీ, మహిళలకు లెమన్ స్పూన్, షటిల్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలు, యువకులకు బహుమతులు అందజేశారు. మండలంలోని బొల్లాపల్లి, పేరూరుపాడు, గుమ్మనంపాడు తదితర గ్రామాల్లో ఎన్‌టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్లటూరులో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పెమ్మసాని నాగేశ్వరరావు, గోవింద నాయక్, హనుమా నాయక్, అర్లలపూడి శ్రీను, బొడ్డపాటి మల్లిఖార్జున, పెంటల వెంకటేశ్వర్లు, వక్కలగడ్డ కొండలరావు, బొట్లగుంట నాగేశ్వరరావు, పల్నాటి వెంకటేశ్వర్లు, పాతకోట వీరయ్య, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

● నాదెండ్ల: తెలుగు జాతి ఆరాధ్య దైవం ఎన్‌టీఆర్ అని మునిసిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎన్‌టీఆర్ వర్ధంతిని టీడీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, నాయకులు శేషయ్య, కే కృష్ణారావు, హరిబాబు, కోటేశ్వరరావు, పూర్ణయ్య, బసవయ్య, రామారావు, జాన్‌బాబు, శ్రీను మేస్త్రి, ఆంజనేయులు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

● యడ్లపాడు: తెలుగువారి గుండెచప్పుడు నందమూరి తారకరామారావు అని మాజీ ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ పోపూరి గంగయ్యచౌదరి అన్నారు. మండల కేంద్రమైన యడ్లపాడు స్టేజి సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు నివాళులర్పించారు. మైదవోలు రోడ్డులోని విగ్రహానికి, ఎర్రచెరువు ఎస్సీ కాలనీలో, యడ్లపాడు పైపెల్లో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 500మందికి అన్నదానం చేశారు. బోయపాలెంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. లింగారావుపాలెంలో పాలకేంద్రం, బీసీ కాలనీ సమీపంలోని విగ్రహాలకు స్థానిక టీడీపీ నాయకులు నివాళులర్పించారు. తిమ్మాపురం, కారుచోల, ఉన్నవ, కొత్తపాలెం, దింతెనపాడు, జగ్గాపురం, జాలాది, చెంఘీజ్‌ఖాన్‌పేట, ఉప్పరపాలెం, మైదవోలు గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు స్థానిక టీడీపీ నాయకులు నివాళులర్పించారు.

● ఈపూరు: మండలంలోని కొండ్రముట్ల, బోడెపూడివారిపాలెం, కొచ్చెర్ల, అంగలూరు, ఈపూరు, వనికుంట, ముప్పాళ్ళ, ఇనుమెళ్ళ, ఊడిజర్ల, కొండాయిపాలెం, గోపువారిపాలెం, బొగ్గరం, గుండేపల్లి గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో టీడీపీ నాయకులు జగ్గారావు, బాలయ్య, కోటేశ్వరరావు, శాంతారావు, వీరాంజనేయులు, సైదులు, చంద్రరావు, శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, మోషే తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11226, 99854 11220
99852 07026



నరసరావుపేటలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్

## అంగన్‌వాడీలపై ఎస్మా, షోకాజ్ నోటీసులు

**● మూకుమ్మడిగా షోకాజ్ నోటీసులకు సమాధానం**

నరసరావుపేట టౌన్, జనవరి 18: ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెను గురువారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట గాంధీ పార్కు వద్ద కొనసాగించారు. అంగన్‌వాడీ సమస్యలను వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించకుండా ఎస్మా ప్రయోగించి షోకాజ్ నోటీసులు అందజేసింది. దీంతో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు నరసరావుపేట పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. మూకుమ్మడిగా జిల్లా శిశుసంక్షేమ కార్యాలయానికి వెళ్లి షోకాజ్ నోటీసులకు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ డీ శివకుమారి మాట్లాడుతూ అంగన్‌వాడీలు సమస్యలు పరిష్కరించాలని సమ్మె నోటీసులు ఇచ్చి సమ్మె కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం మొండిగా వ్యవహిస్తూ వేతనాలు పెంచేదిలేదని చెబుతోందన్నారు. ఐదుసార్లు చర్చలు జరిపినా విఫలం అయ్యాయన్నారు. కనీసవేతనం, గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు కేపీ మెటిల్డాదేవి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



ఐసీడీఎస్ అధికారికి షోకాజ్ నోటీసులకు సమాధానం అందజేస్తున్న అంగన్‌వాడీలు

### పోలీసుల అదుపులో మద్యం విక్రేతలు

నరసరావుపేట లీగల్, జనవరి 18: అక్రమం మద్యం కలిగి ఉన్న కేసులో నిందితులను మొదటి పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నిందితుల వద్ద నుంచి సుమారు 35 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

## ప్రజావేదికకు ప్రజా స్పందన కరువు

**● తూతూ మంత్రంగా ఆడిట్ నిర్వహించారని విమర్శలు**

వినుకొండ టౌన్, జనవరి 18: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 15వ జాతీయ ఉపాధి హామీ ప్రజావేదిక కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో 26 గ్రామపంచాయతీల్లో మొత్తం 725పనులకు గాను రూ.7,53,99,942లు వేతనాలు, రూ.6,76,40,896 మెటీరియల్ కింద మొత్తం రూ.14,30,40,838ల చెల్లింపులపై ప్రజావేదిక నిర్వహించారు. సోషల్ ఆడిట్ సిబ్బంది వివిధ గ్రామాల్లో నిర్వహించి గ్రామసభల నివేదికలను ప్రజావేదికలో చదివి వినిపించారు. పిట్టంబండ గ్రామంలో లేనివారు, 15 సంవత్సరాల క్రితం చనిపోయిన వారికి కూడా జాబ్‌కార్డులు కలిగి ఉన్నారంటూ గ్రామానికి చెందిన దుర్గాసింగ్ అధికారుల దృష్టికి తెచ్చారు. అదేవిధంగా జాలలపాలెంలో బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్‌కార్డులు మ్యాపింగ్ చేయకపోవడంతో కొందరికి అకౌంట్లలో డబ్బులు జమ కాకపోవడంపై డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ టెక్నికల్ సిబ్బందిపై మండిపడ్డారు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో సోషల్ ఆడిట్ సిబ్బంది సమగ్ర విచారణ చేపట్టలేదన్న విమర్శలు కూడా ప్రజావేదిక వద్ద వినిపించాయి. కార్యక్రమంలో ఏపీడీ బూసిరెడ్డి, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి విజయలక్ష్మీకుమారి, అంబుడ్స్‌మెన్ షేక్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

## రేపటి చలో విజయవాడను జయప్రదం చేయండి

**● సీఐటీయూ నాయకులు**

వినుకొండ, జనవరి 18: పట్టణంలోని సురేష్‌మహల్ రోడ్డులో అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ 38వ రోజు గురువారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా శిబిరాన్ని సందర్శించిన పల్నాడు జిల్లా సీఐటీయూ నాయకులు విజయ్‌కుమార్, గోపాలరావులు మాట్లాడుతూ ఉద్యోగ భద్రతపై ప్రభుత్వం భయపెడితే బెదిరేది లేదని, పోరాటాల ద్వారా అంగన్‌వాడీల హక్కులు సాధించుకుంటామన్నారు. ఈ నెల 20వ తేదీన విజయవాడలో జరిగే రాస్తారోకో కార్యక్రమంలో అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూసీ నాయకులు మారుతివరప్రసాద్, హనుమంతరెడ్డి, ఆంజనేయరాజు, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన భూమిని అప్పగించాలంటూ నిరసన

వినుకొండ టౌన్, జనవరి 18: ఆక్రమణకు గురైన భూములను భూ యజమానులకు అప్పగించాలంటూ పట్టణానికి చెందిన నూనె వెంకయ్య కుటుంబసభ్యులు గురువారం పట్టణంలోని కారంపూడి రోడ్డులో నిరసన వ్యక్తం చేశారు. బ్రిటీష్ కాలం నుంచి సర్వే నెం. 306/7లో 5.81 ఎకరాల భూమి నూనె వెంకయ్య అన్నదములు వారసులై ఉన్నారని, పట్టణానికి చెందిన ఓ ప్రముఖవ్యాపారవేత్త ఆక్రమించుకొని వెంచర్ల పేరుతో ప్లాట్లుగా విభజించి అమ్ముతున్నారని, ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. జిల్లా అధికారులు స్పందించి ఆక్రమణకు గురైన భూములను ఇప్పించాలంటూ అధికారులను వేడుకున్నారు.

### తహసీల్దార్ కుటుంబరావు బదిలీ

యడ్లపాడు, జనవరి 18: యడ్లపాడు మండల తహసీల్దార్ వైవీబీ కుటుంబరావు బదిలీ అయ్యారు. కలెక్టర్ కార్యాలయంలో పర్యవేక్షకునిగా విధులు నిర్వహిస్తున్న ఆయనను రెండునెలల క్రితం యడ్లపాడు తహసీల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో సీసీఎల్ఏ కమిషనర్ ఈ నెల 16న 19మంది తహసీల్దార్‌ను బదిలీచేస్తూ ఉత్తర్వు రాగా కుటుంబరావును గిద్దలూరుకు బదిలీ చేశారు.

## యడ్లపాడు ఎస్ఐగా శ్యామ్యూల్ రావీవ్‌కుమార్



యడ్లపాడు, జనవరి 18: యడ్లపాడు పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా జె శ్యామ్యూల్ రాజీవ్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐగా పని చేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. కాగా ఇక్కడ పనిచేస్తున్న సురేష్‌బాబు స్పెషల్ బ్రాంచ్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రావీవ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేస్తానన్నారు.

## గేదెల యజమానులకు బీమా చెక్కుల పంపిణీ

వినుకొండ, జనవరి 18: స్థానిక నరసరావుపేట రోడ్డులోని సంగం పాలసేకరణ కేంద్రంలో ఎండ్లూరి సుబ్బారావు అధ్యక్షతన పాలకవర్గ జనరల్ బాడీ సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశంలో డెయిరీ డైరెక్టర్ గడిపూడి ఆంజనేయులు, వినుకొండ పాలశీతలీకరణ మేనేజర్ నాగప్రభు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర యూనియన్ ప్రధానకార్యదర్శి ఆలూరి రమణయ్య మాట్లాడుతూ డీవీసీ అభయలో మరణ సహాయనిధి కింద రూ.1.50లక్షలు, రిటైర్‌మెంట్ పథకం ద్వారా లక్ష రూపాయలు వస్తాయన్నారు. అనంతరం దూళిపాళ్ల వీరయ్య మరణసహాయనిధి కింద బీమా పథకంలో భాగంగా కంభంపాడుకు చెందిన నాసరయ్యకు రూ.50వేలు చెక్కుతో పాటు మరికొందరికి బోనస్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వినుకొండ బ్రాంచి కార్యదర్శి పసుపులేటి సుబ్బారావు, కోఆర్డినేటర్ జీ. రామకోటయ్య, ఎం.హరికృష్ణ, ఎం.సురేష్, రామకృష్ణ, కిరణ్, ప్రసాద్, ఏసుబాబు, రామాంజనేయులు, శ్రీకాంత్, హర్షవర్ధన్‌రావు, హనుమంతరావు పాల్గొన్నారు.

## వార్షిక ప్రణాళిక ప్రకారమే చెల్లింపులు: ఎంపీడీవో

నాదెండ్ల, జనవరి 18: ప్రస్తుతం రూపొందిస్తున్న వార్షిక ప్రణాళిక ప్రకారం పంచాయతీల్లో చెల్లింపులు ఉంటాయని ఎంపీడీవో జాకీర్ హుస్సేన్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో 2024-25 గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, ఉప సర్పంచ్‌లు తదితరులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ పంచాయతీలకు వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు, పంచాయతీల్లో ఆదాయం తదితరాలను బేరీజు వేసుకొని పనులకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఏ పనులకు ఎంత మొత్తం అన్న విషయం కూడా పొందుపరచాలన్నారు. సమావేశంలో ఎంపీపీ తలతోటి రాణి, రమణ, భీమినేని దయాసాగర్ పాల్గొన్నారు.